

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 3 నవంబరు 2022 గురువారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 254

అబద్ధాలతో వాస్తవాలను

## కప్పిపుచ్చాలనుకుంటున్న బుగ్గన

శాసనమండలిలో టీడీపీ పక్ష నేత యనమల రామకృష్ణుడు



8

జగన్‌రెడ్డి పాలనలో

## సీమకు తీవ్ర అన్యాయం

● మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు



9

కుప్పంలో

## ప్రజాస్వామ్యం ఖూనీ

● తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత



10

యూనివర్సిటీ

# మీ అబ్బ జాగీరా?

- ప్రసాదరెడ్డి అక్రమాలపర్వం వెనుక ఎ2!
- విజయసాయి ఆశీస్సులతోనే విసి అక్రమాలు
- వర్సిటీలో ఏ మూల చూసినా అవినీతి మేట
- కలప దొంగతనం నుంచి ముద్రణాలయం మూతదాకా!
- వర్సిటీలో అడుగడుగునా దోపిడీరాజ్యమే




విసి ప్రసాదరెడ్డి లీలలు పార్ట్ - 2

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - విశాఖపట్నం)

ఆంధ్రా యూనివర్సిటీలో వ్యవహారం కంచే చేనుమేసిన చందంగా తయారైంది. యూనివర్సిటీని కంటికి రెప్పలా కాపాడుతూ విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాల్సిన వైస్‌చాన్స్‌లర్ ప్రసాదరెడ్డే అక్రమార్కుడిగా మారి అడ్డంగా దోచేస్తున్నారు. నిన్నటివరకు విసి ప్రసాదరెడ్డి అడ్డగోలు వ్యవహారాల వెనుక ఎవరో వైసిపి నేత ఉన్నారని మాత్రమే చైతన్యరథం పసిగట్టింది. అయితే వర్సిటీలో జరుగుతున్న అడ్డగోలు వ్యవహారాలపై చైతన్యరథంలో ధారావాహికలో మొదటి భాగం ప్రచురితమైన ప్రసాదరెడ్డి వెనుక ఉన్న అసలు దొంగ కలుగులో నుంచి బయటకు వచ్చాడు. విశాఖలో తిష్టవేసి 40నెలల్లో 40వేలకోట్లు బొక్కేసిన ఎ2 విజయసాయిరెడ్డే ప్రసాదరెడ్డి వెనుక ఉన్న అదృశ్య హస్తమని తేలిపోయింది.

4

# ఎర్రన్నా.. మళ్లీ ఎప్పుడు పుడతావు?

- ఉత్తరాంధ్రకు మీరు అందించిన సేవలు అజరామరం
- మీ ఆశయ సాధన కోసం పునరంకితమవుతాం
- ఎర్రన్నాయుడుతో అనుభవాలను గుర్తు చేసుకున్న కార్యకర్తలు
- నిమ్మాడలో పార్టీ శ్రేణులు, ఘననివాళులు



6

# మహాపురుషుడి మైలురాళ్లు



## యుగపురుషుడు

శ్రీకృష్ణుని పాత్ర 17 సార్లు పోషించి
ఆంధ్రులకు "శ్రీకృష్ణుడు అంటే ఎన్.టి.ఆర్."
అనిపించేలా పాత్రకు
ప్రాణం పోసిన ఏకైక నటుడు
యుగపురుషుడు ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## విజయనగరంలో గిరిజన విశ్వవిద్యాలయం

గిరి పుత్రులకు మెరుగైన విద్య
అందించేందుకు గిరిజన విశ్వవిద్యాలయం
నెలకొల్పారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్





మన సంస్కృతి
సంస్కారాలను,
చైతన్య వికాసాలను
తెలిపేది మన పలుకు.
#100YearsOfNTR #NTRLivesOn




మైనారిటీ డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : నిరుద్యోగ యువతకు 5 లక్షల రుణం
119
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
హామీ అమలు చేయకుండా నిరుద్యోగ, మైనారిటీ యువతను వంచించాడు.
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

# యూనివర్సిటీ మీ అబ్బ జాగీరా?

- ప్రసాదరెడ్డి అక్రమాలపర్వం వెనుక ఎ2!
- విజయసాయి ఆశీస్సులతోనే వీసి అక్రమాలు
- వర్సిటీలో ఏ మూల చూసినా అవినీతి మేట
- కలప దొంగతనం నుంచి.. ముద్రణాలయం మూతదాకా!
- వర్సిటీలో అడుగడుగునా దోపిడీరాజ్యమే



**వీసి ప్రసాదరెడ్డి లీలలు పార్ట్ - 2**

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - విశాఖపట్నం)

ఆంధ్రా యూనివర్సిటీలో వ్యవహారం కంచే చేను మేసిన చందంగా తయారైంది. యూనివర్సిటీని కంటికి రెప్పలా కాపాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన వైస్‌చాన్సలర్ ప్రసాదరెడ్డే అక్రమార్కుడిగా మారి అడ్డంగా దోచేస్తున్నారు. నిన్నటివరకు వీసి ప్రసాదరెడ్డి అడ్డగోలు వ్యవహారాల వెనుకవున్నది వైసిపి నేత ఉన్నారని మాత్రమే చైతన్యరథం పసిగట్టింది. అయితే వర్సిటీలో జరుగుతున్న అడ్డగోలు వ్యవహారాలపై చైతన్యరథంలో ధారావాహికలో మొదటి భాగం ప్రచురితమైన ప్రసాదరెడ్డి వెనుక ఉన్న అసలు దొంగ కలుగులో నుంచి బయటకు వచ్చాడు. విశాఖలో చిన్న పేద 40 నెలల్లో 40వేలకోట్లు దోచేసిన ఎ2 విజయసాయిరెడ్డే ప్రసాదరెడ్డి వెనుక ఉన్న అదృశ్య హస్తమని తేలిపోయింది. మేమింకా తన పేరు చెప్పక ముందే గుమ్మడికాయల దొంగవరంటే భుజాలు తమ తడుముకున్నట్లుగా విజయసాయిరెడ్డి బుధవారం నేరుగా రంగంలోకి దిగి ప్రసాదరెడ్డికి వత్తాసుపలుకుతూ వరుస ట్వీట్లు పెట్టడం మాజీగారి యాదవ్ రాష్ట్రపతులను విస్మయానికి గురి చేసింది. ప్రజాజీవితంలోకి వచ్చాక ఎ2 బుద్ధి మార్చుకున్నారేమోనని చూసు ఎక్కడో కింద చిన్న ఆశ ఉండేది. ఎయు వీసి వ్యవహారంలో విజయసాయి స్పందన చూశాక ఆయన నైజం మారలేదని స్పష్టమైంది. సూట్ కేసు కంపెనీలు, క్విడ్ ప్రోకో లక్షకోట్లు కొల్లగొట్టిన వ్యవహారంలో తన బాస్‌కు తర్ఫీదు సలహాలిచ్చి 16నెలలు చిప్పకూడు తిన్న విజయసాయిరెడ్డి వైసిపి అధికారంలోకి వచ్చాక విశాఖలో విశ్వరూపం చూపిస్తున్నారు. తన అడ్డగోలు వ్యవహారాలకు వేదికగా ఆంధ్రా యూనివర్సిటీని అడ్డాగా చేసుకోవడం ఈ దఫలో కొత్త ట్విస్ట్.

## వాల్యుయేషన్ నుంచి నియామకాల దాకా..

ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ప్రసాదరెడ్డి పరిపాలనలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు అన్నీ ఇన్నీకావు. ప్రసాదరెడ్డి నేతృత్వంలో విద్యార్థి, పరిశోధక ఉద్యోగులపై వేధింపులు నిత్యకృత్యంగా మారాయి. ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో తమ సొంత, బినామీ కళాశాలలకు మేలు చేకూర్చేందుకు భారతదేశంలో ఏ విశ్వవిద్యాలయంలో లేనివిధంగా - రీవాల్యుయేషన్ ప్రక్రియనే మార్చేశారు వీసి ప్రసాదరెడ్డి. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 'రీ-రీవాల్యుయేషన్' ప్రక్రియలో సదరు విద్యార్థి పాస్ అయ్యేంతవరకు జవాబు పత్రాలను వాల్యుయేషన్ చేస్తూ వారి బినామీ కళాశాలలకు అనుచిత లబ్ధి చేకూరుస్తూ భారీ అవినీతికి తెరలేపారు. ఈ విషయమై గవర్నర్ తోపాటు ప్రభుత్వానికి అనేక ఫిర్యాదులు వెళ్లాయి. అయినా పట్టించుకోకపోవడంతో 'రీ- రీవాల్యుయేషన్'పై కొందరు హైకోర్టును ఆశ్రయించారు.

## నిబంధనలకు విరుద్ధంగా పిహెచ్‌డి అడ్మిషన్లు

ఆంధ్ర యూనివర్సిటీలో ట్రాన్స్ డిసిప్లినరీ కోటా కింద రీసెర్చ్ పాల్ అనే ఒక ప్రతిపాదన తెచ్చి యుజిసి నిబంధనలకు విరుద్ధంగా 500మందికి పైగా అనర్హులకు పిహెచ్‌డి అడ్మిషన్లు ఇచ్చారు. ఇందుకుగాను ఒక్కొక్క అభ్యర్థి నుండి లక్షలాది రూపాయలు వసూలు చేశారు. ఎగ్జిక్యూటివ్ కోటా కింద ఇచ్చే పిహెచ్‌డి అడ్మిషన్లపై హైకోర్టు తీర్పు గతంలో నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చినట్లు వెలువరించినప్పటికీ ఎగ్జిక్యూటివ్ కోటా పేరు మార్చి ట్రాన్స్ డిసిప్లినరీ కోటా కింద పిహెచ్‌డి సీట్లను ఇష్టారాజ్యంగా ఇచ్చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న వారికి కూడా అర్హత లేకుండా రీసెర్చ్ గైడ్స్ ఇచ్చి వారికి అక్రమంగా అడ్మిషన్లు కట్టబెట్టి వారికోసం రీసెర్చ్ డైరెక్టర్లను కేటాయించారు. ఈ వ్యవహారంలో కోట్లాది రూపాయలు చేతులు మారాయని యూనివర్సిటీ కోడై కూస్తున్నా పట్టించుకునేవారు వైసిపి అధినేత కావడంతో పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

## నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు

యుజిసి నిబంధనలకు విరుద్ధంగా దాదాపు 30 మంది తమ సొంత వ్యక్తులకు అడ్జంక్ట్ ప్రొఫెసర్స్‌గా రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటించ కుండా, ఎటువంటి కోడ్ లేకుండా లక్షలాది రూపాయల జీతంతో నియమించారు. భారీఎత్తున సొమ్ములు చేతులు మారిన ఈ వ్యవహారంపై విచారణ జరపాలని

(మిగతా వివరాలు 5వ పేజీలో)

## అటవీచట్టాలను ఉల్లంఘించి చెట్ల నరికివేత

ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో 70 ఎకరాల్లో విస్తరించి ఉన్న అటవీ సంపదను ఫారెస్టు విభాగం అనుమతి లేకుండా కొట్టేసి కోట్లాదిరూపాయల కలప తరలించేశారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే సాకుతో పర్యావరణ, ఫారెస్ట్ చట్టాలను ఉల్లంఘించి వేలాది రకాల అరుదైన వృక్ష సంపదను కొల్లగొట్టారు. రాజారెడ్డి అనే వ్యాపారి సహకారంతో జేమ్స్ స్టీఫెన్, పెనుమాక అనే పాలకమండలి సభ్యులతో కలిసి కుట్రపన్ని ఈ స్మగ్లింగ్ చేయడంపై జిల్లా అధికారులకు, ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకునే నాథుడే లేడు. యూనివర్సిటీకి యూజీసీ విడుదల చేసిన 100 కోట్ల రూపాయల రూసా పథకం నిధులను నిబంధనలకు విరుద్ధంగా తమకు అనుకూలమైన కాంట్రాక్టర్లకు అప్పగించి కోట్లాది రూపాయలు దుర్వినియోగానికి పాల్పడ్డారు.



# యూనివర్సిటీ మీ అబ్బ జాగీరా?



విద్యార్థి సం ఘాలు డిమాండ్ చేశాయి. వీసీ పదవీ విరమణ చెందిన దాదాపుగా 43 మంది ఆచార్యులను నిబంధనలకు తిలోదకాలిచ్చి వారిని హానరరీ ప్రొఫెసర్లుగా నియమించి రెగ్యులర్ పోస్టులకు సంబంధించిన పదవులు కేటాయించారు.

## కొనుగోళ్లలో భారీగా అక్రమాలు!

వీసీ విరమణచేసిన ఆచార్య వేద్యాది కృష్ణ మోహన్ ను నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రార్ గా నియమించి కంప్యూటర్ కొనుగోళ్ల నుండి ఓఎంఆర్ ఆన్సర్ షీట్ల కొనుగోలు వరకు వ్యవహారాలతో అవినీతి అక్రమాలకు తెరలేపారు. అడ్డగోలుగా అనేక మందిని నియమించడంతోపాటు ప్రమోషన్స్ ఇవ్వడం కోసం యూనివర్సిటీలో గతంలో ఎన్నడూ లేని విధంగా కుసంస్కృతిని ప్రవేశపెట్టారు. ఆంధ్ర యూనివర్సిటీలో జరిగే వివిధ లావాదేవీల కోసం ప్రభుత్వ బ్యాంకులు, సర్వీసు బ్యాంకులు ఉండగా, వాటితో ఒప్పందాలను రద్దు చేసుకొని ప్రైవేటు బ్యాంకులైన ఐసిఐసిఐ, హెచ్.డి.ఎఫ్.సి వంటివాటితో ఒప్పందాలు చేసుకున్నారు. కమీషన్ల కోసం సర్వీస్ బ్యాంకుల్లో ఉన్న ఆంధ్ర యూనివర్సిటీ ఫిక్స్ డిపాజిట్లను మార్చివేశారు. సిఎస్ఆర్ నిధుల కింద ఆంధ్ర యూనివర్సిటీకి వివిధ సంస్థలు ఇచ్చే నిధులను, యుజిసి విడుదల చేసిన రూసా పథకం నిధుల కింద నిర్మించే భవనాలను వేర్వేరుగా చూపించి కోట్లాది రూపాయల సి ఎస్ ఆర్ నిధులను పక్కదారి పట్టించారు.

## విద్యార్థులపై మోయలేని భారం!

యూనివర్సిటీకి వివిధ ఆదాయమార్గాలు ఉండగా, ఆర్థిక క్రమశిక్షణ చేతగాని వీసీ ప్రసాదరెడ్డి ఫీజుల పెంపుతో విద్యార్థులపై మోయలేని భారం మోపారు. డిగ్రీ, పీజీ, పీహెచ్ డి అనే తేడా లేకుండా ఫీజులను విపరీతంగా పెంచి నిర్వహణ వ్యయం తగ్గించుకోవడం కోసం హాస్టళ్ళను సైతం నెలలపాటు మూసి వేసి ఆన్లైన్ తరగతులను తలపెట్టారు. కేవలం పరీక్షలకు మాత్రమే విద్యార్థులకు అనుమతించి వర్సిటీ అకడమిక్ వాతావరణాన్ని కలుషితం చేశారు. క్లాసులు జరపకుండా, టెస్టులు జరగనీయకుండా విశ్వవిద్యాలయాన్ని భ్రష్టుపట్టించారు. మహారాణిపేట లేడీస్ హాస్టల్, ఇంజనీరింగ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ హాస్టల్స్ లో వార్డెన్లు తమ ఇష్టానుసారం ఉద్యోగులను ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా లంచాలు తీసుకొని నియమించుకుంటున్నారు. విద్యార్థులకు అందించ వలసిన నాణ్యమైన మెనూ ఇవ్వకుండా, వార్డెన్లు కాంట్రాక్టర్ల నుండి లంచాలు తీసుకుని విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. మెస్ బిల్లులు, కరెంటు బిల్లులు విపరీతంగా పెంచి కార్పొరేట్ సంస్థలకు మించి విద్యార్థులను దోపిడీకి గురి చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోకుండా పాపపుసొమ్మును పంచుకుంటున్నారు.

## కమీషన్ల కక్కుర్తితో ముద్రణాలయం మూత

కమీషన్ల కక్కుర్తితో ఆంధ్ర యూనివర్సిటీలో ఎంతో చరిత్ర కలిగిన అధునాతనమైన సామగ్రి కలిగిన ముద్రణాలయాన్ని మూతవేయించారు. పేపర్, స్టేషనరీ కొనుగోళ్లలో వచ్చే కమీషన్ల కోసం పథకంగా ముద్రణాలయాన్ని మూసివేసి, అందులో పనిచేస్తున్న అనుభవజ్ఞులైన టెక్నికల్ ఉద్యోగులను ఇతర విభాగాలకు బదిలీచేశారు. వారితో ఏ అవసరం లేని సామాన్య శ్రామికులుగా నియమించారు. పేపర్, ఇతర సామగ్రిని ప్రైవేటు వెండర్స్ నుండి కొనుగోలు చేస్తూ కోట్లాది రూపాయల అవినీతి, అక్రమాలకు తెరలేపారు.





# ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ ఎర్రన్న

## నిమ్మాడలో విగ్రహావిష్కరణ







# ఎర్రన్నా.. మళ్లీ ఎప్పుడు పుడతావు?

- ఉత్తరాంధ్రకు మీరు అందించిన సేవలు అజరామరం
- మీ ఆశయ సాధన కోసం పునరంకితమవుతాం
- ఎర్రన్నాయుడుతో అనుభవాలను గుర్తు చేసుకున్న కార్యకర్తలు
- టిడిపి కేంద్ర కార్యాలయం, నిమ్మాడలో పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యుల ఘన నివాళులు



అమరావతి (చైతన్యరథం), నవంబర్ 2: మాజీ కేంద్రమంత్రి, ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం చివరిశ్వాస వరకు అలుపెరుగని కృషిచేసిన మహానీయుడు, కేంద్ర మాజీమంత్రి దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు 10వ వర్ధంతి ఆయన స్వస్థలమైన శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మాడలో ఏర్పాటు చేసిన ఎర్రన్నాయుడు కాంస్య విగ్రహాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాజమహేంద్రవరం శాసనసభ్యులు ఆదిరెడ్డి భవాని, వారి కుటుంబ సభ్యులు, జిల్లా ముఖ్యనాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం ఎర్రన్నాయుడు ఫోటో వద్ద ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాలలో పలువురు రక్తదానం చేశారు. రక్తదాతలను అచ్చెన్నాయుడు అభినందించారు.

### ఎర్రన్న ఆశయసాధనకు పునరంకితమవుతాం!

నిరంతరం ఉత్తరాంధ్ర అభ్యున్నతి కోసం పనిచేసిన ఎర్రన్నాయుడు ఆశయసాధన కోసం కృషిచేస్తామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆయనతో కలిసి పనిచేసిన రోజులు మరువలేమని అన్నారు. కేవలం ఉత్తరాంధ్రలోనేకాక ఉమ్మడి తెలుగురాష్ట్రాల హృదయాల్లో ఎర్రన్నాయుడు చెరగని ముద్ర వేశారన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిగా పనిచేసిన సమయంలో రాష్ట్రానికి వేలకోట్ల నిధులు రాబట్టి అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిపై యర్రన్న చూపిన చొరవ, కృషి, పట్టుదల తమకు మార్గదర్శక మని, ఆయన బాటలో పయనిస్తామని తెలిపారు.

### ఉత్తరాంధ్ర బెబ్బులి ఎర్రన్నాయుడు

బీసీల అభ్యున్నతికి కింజరాపు ఎర్రన్నాయుడు అవిశ్రాంతంగా కృషి చేశారని తెలుగుదేశం పార్టీ నేతలు కొనియాడారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఉదయం ఎర్రన్నాయుడి 10వ వర్ధంతి జరిగింది. ఎర్రన్నాయుడు చిత్రపటానికి నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకుడంటే ఎలా ఉండాలో ఆయన్ని చూసి నేటితరం నేర్చుకోవాలని నేతలు అన్నారు. ప్రతి తెలుగుదేశం కార్యకర్త ఎర్రన్నాయుడిని ఒక రోల్ మోడల్ గా తీసుకోవాలని చెప్పారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగు రాజకీయాలలో ఒక విలక్షణమైన నాయకుడు ఎర్రన్నాయుడని అన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం చివరిశ్వాస వరకు అలుపెరగని పోరాటం చేసిన యోధుడని కొనియాడారు. 1999 నుంచి 2004 వరకు పార్లమెంటు సభ్యుడిగా ఉన్నారని, ముక్కు మొహం తెలియని వాళ్ళు వచ్చి అడిగినా కాదనకుండా సహాయం చేసేవారని తెలిపారు. తెలుగుదేశం గౌరవాన్ని జాతీయ స్థాయిలో ఇనుమడింప చేశారని చెప్పారు. అలాంటి నాయకుడు మృతి చెంది దశాబ్ద కాలం గడిచిందంటే నమ్మలేకపోతున్నామన్నారు. ఒక మహోన్నతమైన బీసీ నాయకుడిని టీడీపీ కోల్పోవడం పార్టీకి తీరనిలోటని కాలువ శ్రీనివాసులు చెప్పారు. ఎర్రన్నాయుడు నేడు జీవించి ఉంటే జాతీయ రాజకీయాలు మరో విధంగా ఉండేవని పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. ఎర్రన్నాయుడు పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, కేంద్రమంత్రిగా, శాసన సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా, గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్‌గా విశేష సేవలు అందించారని చెప్పారు.

### చంద్రన్న ఆత్మబంధు యర్రన్న

పార్టీ అధినేత చంద్రబాబునాయుడికి అత్యంత సన్నిహితంగా మెలిగిన నేత ఎర్రన్నాయుడు అని మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణ చెప్పారు. ఎర్రన్నాయుడికి తన సొంత అజెండా అంటూ ఏమీ లేదని, పార్టీ అజెండాయే తన అజెండాగా ముందుకుసాగుతున్నారు. తెలుగుదేశం పార్టీ ద్వారా రాష్ట్రానికి, తెలుగువారికి విశేష సేవలు అందించారని కొనియాడారు. అనేక మందికి నాయకులుగా ఎదిగేందుకు అవకాశం కల్పించారని చెప్పారు. ఒకసారి సర్వసభ్యం సభలో తనని గుర్తించి చంద్రబాబుకి చెప్పి పార్లమెంటుకు పోటీ చేసే అవకాశం ఎర్రన్నాయుడు కల్పించారని ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. అలాంటి నాయకుడు చనిపోవడం తమలాంటి వాళ్లకు, పార్టీకి కూడా తీరని లోటని చెప్పారు. నాయకుడు ఎలా ఉండాలో ఎర్రన్నాయుడిని చూసి నేర్చుకోవాలని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా చెప్పారు. నేడు ఎర్రన్నాయుడు మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు మనతోనే ఉన్నాయన్నారు. ఎర్రన్నాయుడి కుటుంబానికి చంద్రబాబు ఎంతో అండగా నిలబడ్డారని చెప్పారు. ఎర్రన్నాయుడు తమ్ముడు అచ్చెన్నాయుడిని పార్టీ అధ్యక్షుడిగా, తనయుడిని పార్లమెంటు సభ్యునిగా, కుమార్తెను శాసన సభ్యురాలిగా చేసి ఆ కుటుంబానికి ఎంతో గౌరవాన్ని ఇచ్చారని తెలిపారు.

### బీసీలకు రిజర్వేషన్లలో ఎర్రన్న కీలకపాత్ర

నాడు ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలోనూ, చంద్రబాబు హయాంలో 24 శాతం బీసీ రిజర్వేషన్లు 34 శాతానికి పెంచడంలోనూ ఎర్రన్నాయుడు కీలకపాత్ర పోషించారని పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి చెప్పారు. కానీ, నేడు జగన్‌రెడ్డి ఆ బీసీ రిజర్వేషన్లను తిరిగి 24 శాతానికి కుదించడంతో 16,500 స్థానిక సంస్థల పదవులు బీసీలు కోల్పోయినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వాన్ని కూలదోసి బీసీలకు సాధికారత సాధించిన రోజే ఎర్రన్నాయుడికి నిజమైన నివాళి అని చెప్పారు.

శాసన మండలి సభ్యులు పరుచూరి అశోక్ బాబు, టీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ బొరపనేని నరేంద్ర, అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బొద్దులూరి వెంకటేశ్వరరావు, ఎన్నారై కో ఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్, కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాం ప్రసాద్, అఫ్జల్ కమిటీ సభ్యులు హాజీ హసన్ బాషా, హెచ్ఆర్డీ సభ్యులు ఎస్.పి సాహెబ్, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కొంతు శివశంకర్‌రెడ్డి, సయ్యద్ అఫ్జల్ అలీ, పెద్దల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధాలతో వాస్తవాలను కప్పిపుచ్చాలనుకుంటున్న బుగ్గన

**• విద్యుత్ మీటర్ల పేరుతో రూ.3.500 కోట్ల కుంభకోణం • వినియోగం తెలుసుకోవడానికి రూ300ల మీటర్ చాలు**

**• రూ.35 వేల స్మార్ట్ మీటర్ అవసరం లేదు • శాసనమండలిలో టీడీపీ పక్ష నేత యనమల రామకృష్ణుడు**

అమరావతి, నవంబరు 2(చైతన్యరథం): రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అబద్ధాలతో వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నాడని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరోసభ్యులు, శాసన మండలిలో ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. జగన్‌రెడ్డి తన పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బుగ్గ, మరో ప్రాంతాల చిచ్చు పెడుతున్నారని బుధవారం ఆయన ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఆయన ప్రకటన యథాతథంగా... జగన్‌రెడ్డి తన అరాచక పాలనతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. ఏడు నెలల్లో రూ.53,600 కోట్ల అప్పు చేసింది చాలక మార్కెట్లోకి బోర్డు ద్వారా మరో రూ.5 వేల కోట్ల అప్పు చేసేందుకు రంగం సిద్ధం చేశారు. 2014 నుంచి 2019 ఐదేళ్లలో చేసిన అప్పులు రూ.2,67,210కోట్లు అయితే, వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పులు మూడేళ్లన్నరేళ్లలో రూ.4 లక్షల కోట్లు. ఏడాదికి దాదాపు రూ.1,30,000 కోట్లు అప్పు చేసి టీడీపీ కంటే తక్కువ అప్పు చేశామని చెప్పడం బుగ్గన దిగజారుడుతనానికి నిదర్శనం. లక్ష కోట్ల ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ చేసి బడ్జెట్‌లో చూపకుండా దాచిపెట్టారని కాగ్ తప్పుబట్టిన మాటవాస్తవం కాదా? వైసీపీ ప్రభుత్వ లెక్కలపై కాగ్ క్వాలిఫైడ్ ఒపీనియన్ ఇచ్చిన మాట వాస్తవం కాదా?

## రైతు పథకాలు నిర్వీర్యం

రైతులకు ఉపయోగపడే పథకాలను నిర్వీర్యం చేశారు. గతంలో ఇచ్చిన సున్నా వడ్డీ, పావలా వడ్డీ, పంట రుణాలను వైసీపీ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదు. మూడున్నరేళ్లలో రైతులు వడ్డీ



వ్యాపారులను ఆశ్రయించి తీవ్రఅప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అయినా, బుగ్గన అబద్ధాలకు మాత్రం అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. టీడీపీ హయాంలో దాదాపు రూ.10 వేల కోట్ల కౌలు రైతులు రుణం పొందితే, వైసీపీ హయాంలో ఇచ్చింది రూ.4వేల కోట్ల లోపు మాత్రమే. రోగులకు, బాలింత మహిళలకు పౌష్టికాహారం సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో రాష్ట్రంలో పలు ప్రభుత్వ ఆస్పత్రులకు భోజనం నిలిపివేసిన విషయం వాస్తవం కాదా? గుంటూరు జీజీహెచ్‌లో రక్త పరీక్షలకు కూడా దిక్కులేని పరిస్థితి. ఆరోగ్యశ్రీ ఉద్యోగులకు నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉన్న విషయం వాస్తవంకాదా? ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.350 కోట్లు, ఈ.హెచ్.ఎస్. ఫ్యానెల్ ఆస్పత్రి బిల్లులు రూ.100 కోట్లు బకాయిలు ఉన్న విషయం నిజం కాదా? ఉద్యోగుల ఆరోగ్య భద్రత పథకం బిల్లులు సైతం పెండింగ్‌లో ఉన్నవిషయం వాస్తవం కాదా?

## అవివేకాన్ని బయటపెట్టుకున్న బుగ్గన

ఎంత విద్యుత్ వినియోగం అవుతుందో తెలుసుకోవడానికి మీటర్లు బిగిస్తున్నామని బుగ్గన చెప్పడం హాస్యాస్పదం. ఆయన తన అవివేకాన్ని నిస్సిగ్గుగా బయటపెట్టుకున్నారు. ఏపి రంగాల్లో ఎంత విద్యుత్ వినియోగం అవుతుందో తెలుసుకోవడానికి ప్రత్యేకమైన ఫీడర్లు చంద్రబాబునాయుడు తీసుకొచ్చారు. వీటి ద్వారా పరిశ్రమలకు ఎంత విద్యుత్ ఖర్చవుతుందో, వ్యవసాయానికి ఎంత విద్యుత్ ఖర్చవుతుందో తెలుసుకోవచ్చు. అంతేకాకుండా గతంలోనే చంద్రబాబు వ్యవసాయ మోటార్ల విద్యుత్ వినియోగం తెలుసుకోవడానికి హెచ్.వి.డి.ఎస్. సిస్టం తీసుకొచ్చి 33 కేవీ లైన్ నుంచి 11కేవీకి తగ్గించి వేర్వేరు లైన్ ద్వారా మోటార్లకు ఇచ్చే విధానం తీసుకొచ్చారు. అంతగా ఒక్కో వ్యవసాయ బోరు కనెక్షన్‌కు ఎంత ఖర్చవుతుందో తెలుసుకోవాలంటే కేవలం రూ.300లతో మార్కెట్‌లో దొరికే సాధారణ విద్యుత్ మీటర్ అమర్చితే సరిపోతుంది. దీన్ని తెలుసుకోవడానికి రూ.35వేల ఖరీదు చేసే స్మార్ట్ మీటర్లు పెట్టాల్సిన అవసరంలేదు. వ్యవసాయ బోర్లకు మీటర్లు పెట్టాలన్న కేంద్ర ప్రభుత్వమే వెనక్కు తీసుకుంది. కానీ, జగన్‌రెడ్డి మాత్రం మీటర్ల కొనుగోళ్లలో రూ.3,500 కోట్ల కుంభకోణానికి పాల్పడటానికే రైతుల మెడకు ఉరితాళ్లు బిగిస్తున్నారు. స్మార్ట్ మీటర్లతో అన్నదాతకు ప్రమాదం పొంచి ఉంది. మీటర్‌కు సకాలంలో రీఛార్జ్ చేయకపోతే విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. కేవలం విద్యుత్ వినియోగం తెలుసుకోవడానికైతే స్మార్ట్ మీటర్లు అవసరం లేదని యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు.

# బటన్ నొక్కితే రైతుల ఖాతాలో డబ్బు జమవడం మోసం

**77 వేల మంది రైతులకు ఇంకా జమకాని రైతు భరోసా**

**జగన్ పాలనలో 5వేల మంది అన్నదాతల ఆత్మహత్య • మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ**

అమరావతి, నవంబరు 2(చైతన్యరథం): మోసపూరిత వాగ్దానాలతో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చారని మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... జగన్‌రెడ్డి సంక్షేమం బూటకమని రైతు భరోసా అమలులో స్పష్టమవుతోంది. కర్నూలు జిల్లా ఆళ్లగడ్డలో అక్టోబర్ 17న కోట్లు అప్పు పెట్టి మరీ రైతు భరోసా ప్రకటనలు ఇచ్చిన జగన్ రెడ్డి ఇప్పటికీ 77వేల మంది రైతులకు రైతు భరోసా అందించకుండా దగా చేశారు. జగన్ రెడ్డి బటన్ నొక్కగానే రూ.4వేలు రైతుల ఖాతాల్లో పడిపోతాయని ఊదరగొట్టారు. ఇందులో రూ.2వేలు కేంద్ర ప్రభుత్వ వాటా ఉంది. దానికి కూడా జగన్ రెడ్డి తానే విడుదల చేస్తున్నట్లుగా కలరింగ్ ఇచ్చుకున్నారు. జగన్ రెడ్డి బటన్ నొక్కి రెండు వారాలు దాటినా 77 వేల మంది రైతులకు ఇంకా జమ కాలేదు. రైతుల సమస్యల పట్ల ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం ధాన్యం కొంటే 15రోజుల్లో రైతులకు డబ్బులు చెల్లించేది. ప్రకృతి వైపరీత్యాలతో ధాన్యం రైతులు నష్టపోతే టీడీపీ ప్రభుత్వం రంగు మారిన ధాన్యం కూడా కొనుగోలు చేసింది. రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచాం. నేడు జగన్‌రెడ్డి ధాన్యం కొనుగోలు చేసి నెలల తరబడి డబ్బులు ఇవ్వడం లేదు. దీంతో వ్యవసాయాన్ని వదిలేస్తున్నారని అన్నదాతలు వేదనచెందుతున్నారు. రైతులు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయినా జగన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదు. ధాన్యం కొనుగోలు డబ్బులు ఇవ్వకపోవడం వల్ల రైతులు అప్పులపాలవుతున్నారు.

## జగన్ పాలనలో 5 వేల మంది రైతుల ఆత్మహత్య

రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే మూడో స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉంది. ఇప్పటికే జగన్ రెడ్డి పాలనలో 5 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతులకు న్యాయం చేయలేని జగన్ రెడ్డికి అధికారంలో ఉండే



అర్హత లేదు. మోసపూరిత వాగ్దానాలతో అన్ని వర్గాలను జగన్ రెడ్డి మోసం చేశారు. డ్రైనేజీ, ఇరిగేషన్ వ్యవస్థ సక్రమంగా లేదు. ఏమాత్రం వర్షం వచ్చినా పొలాలు మునిగిపోయే పరిస్థితి నెలకొంది. రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వడ్డీలేని రుణాలు ప్రకటనలకే పరిమితం అయ్యాయి. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బుద్ధి చెప్పడానికి అన్నదాతలు సిద్ధంగా ఉన్నారు. జగన్ రెడ్డి హయాంలో రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని కొనకళ్ల నారాయణ చెప్పారు.

# జగన్‌రెడ్డి పాలనలో సీమకు తీవ్ర అన్యాయం

- సీమకు ఒక్క పరిశ్రమైనా తెచ్చారా?
- సీమ నేలపై కృష్ణా జలాలు పారించిన ఎన్టీఆర్, చంద్రబాబు
- పాలనా రాజధానిగా సీమ వారు విశాఖను కోరడంలేదు
- వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే 3 రాజధానుల డ్రామా
- మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు



అమరావతి, నవంబరు 2(చైతన్యరథం): ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో గతంలో ఎన్నడూ జరగనంత అన్యాయం రాయల సీమకు జరిగిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... జగన్‌రెడ్డి సీఎం అయిన తరువాత రాయలసీమ అభివృద్ధి ఆగిపోయింది. సాగునీటి ప్రాజెక్టులు నిలిపేశారు.

రైతులకు యంత్ర పరికరాలు, డ్రిప్ అందటం లేదు. రాయలసీమ పట్ల జగన్‌రెడ్డి వివక్ష, విద్వేష భావం స్పష్టంగా అర్థమవుతోంది. టీడీపీ హయాంలో చంద్రబాబు అనంతపురం జిల్లాలో అంతర్జాతీయ కియా పరిశ్రమ తెచ్చారు. గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి నీరిచ్చాకే కియా వచ్చింది. చిత్తూరు జిల్లాలో హీరో మోటార్స్, సెల్ కాన్ వంటి కంపెనీలు తెచ్చాం. సెంట్రల్ వర్సిటీ, ట్రిపుల్ ఐటీ, ఐజర్ వంటి జాతీయ విద్యా సంస్థలు సీమలో ఏర్పాటుచేశాం. కానీ, జగన్ రెడ్డి సీఎం అయ్యాక రాయలసీమకు ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా? రాయల సీమ వెనుకబాటుతనాన్ని రాజకీయ అవసరాల కోసం వాడుకోవటంలో రాజశేఖర్ రెడ్డి, జగన్‌రెడ్డిల్ని మించినవారు లేరు. రాయలసీమకు కృష్ణా నీరు ఇలా ఇవ్వాలన్న నీటి కోసం రాజశేఖర్‌రెడ్డి ఉద్యమం చేస్తే, ఎన్టీఆర్ రాయలసీమను ఆదుకోవాలని హంద్రీ నీవా, గాలేరు నగరి ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. అవే నేడు రాయలసీమకు వరాలు.

తెలుగుగంగ ద్వారా రాయలసీమ నేలపై కృష్ణా జలాలు పారించిన ఘనత నాడు ఎన్టీఆర్ ది, నేడు చంద్రబాబు నాయుడిది. టీడీపీ హయాంలో హంద్రీనీవా కోసం రూ.4 వేల కోట్లు ఖర్చు చేశాం, హంద్రీనీవాలో అంతర్భాగంగా మారాల, చెర్లోపల్లి, గొల్లపల్లి రిజర్వాయర్లు పూర్తి చేశాం. అనంతపురం జిల్లాలో భైరవానితిప్ప ప్రాజెక్టు, ఉరవకొండ నియోజకవర్గంలో 60 వేల ఎకరాలకు నీరిచ్చే బిందు సేద్యం పనులు ప్రారంభించాం. జగన్ రెడ్డి ముఖ్యమంత్రయ్యాక ఆగిపోయిన పనులు నేటికీ ప్రారంభం కాలేదు. ఇది రాయలసీమకు ద్రోహం చేయటం కాదా? కొత్త ప్రాజెక్టులు కట్టకుండా, ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయకుండా రాయలసీమకు మీరు చేసే మేలేంటో వైసీపీ సమాధానం చెప్పాలి.

**ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టటం దుర్మార్గం**

మూడు రాజధానుల పేరుతో ప్రజల్లో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టటం దుర్మార్గం. విశాఖ వాసులు ఎవరూ పాలనా రాజధాని కోరుకోవటం లేదు. విశాఖలో రాజధాని పెడితే రాయలసీమకు దూరమవుతుంది. న్యాయ రాజధాని ముసుగులో అసలు రాజధానిని రాయలసీమకు దూరం చేసే హక్కు జగన్ రెడ్డికి ఎవరిచ్చారు? 3 రాజధానులపై రాయలసీమలో ప్రజాభిప్రాయం నిర్వహించే దమ్ము వైసీపీకి ఉందా? విశాఖలో పాలన రాజధాని అంటే ఏ రాయలసీమ వాసైనా ఒప్పుకుంటారా?

మూడున్నరేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి లేదు, యువతకు ఉపాధి, ఉద్యోగం, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేదు, రైతులకు గిట్టుబాటు ధరలు లేవు, సబ్సిడీ విత్తనాలు లేవు. జగన్ రెడ్డి సీఎం అయ్యాక సీమ ప్రధాన వాణిజ్య పంట వేరు శనగ పండించే లక్ష ఎకరాల విస్తీర్ణం తగ్గిపోయింది. రాయలసీమ వాసిగా జగన్ రెడ్డి చేసిందేమిటి? అడుగడుగునా సీమకు అన్యాయం చేస్తూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం దుర్మార్గం. చంద్రబాబు కూడా కర్నూలులో హైకోర్టు బెంచ్ పెడతామని చెప్తామన్నారు. తిరుపతిలో భూమన ర్యాలీలు చేస్తే హైకోర్టు రాదు, వైసీపీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తెస్తేనే వస్తుంది. హోదా సాధిస్తారని, బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ తెస్తారని జగన్ రెడ్డిని ప్రజలు గెలిపించారు. కానీ జగన్ రెడ్డి రాయలసీమకు ద్రోహం చేస్తూ ప్రజల్ని మోసగిస్తున్నారు. పక్కనున్న తెలంగాణా ప్రభుత్వం మోటార్లకు మీటర్లు పెట్టం అని తెగేసి చెప్పింది. జగన్ రెడ్డి కేంద్రానికి లొంగి సిగ్గులేకుండా రాష్ట్రంలో ఉన్న 17 లక్షల 54 వేల మోటార్లకు మీటర్లు పెడతామంటున్నారు. వాటిలో 8 లక్షల మీటర్లు సీమలోనే ఉన్నాయి. సీమలో బోర్ల సాగుపైనే రైతులు జీవిస్తున్నారు. జగన్ రెడ్డికి వాళ్ల గొంతు కోయటానికి మనసెలా ఒప్పింది? వైసీపీ ఆర్థిక సహకారంతో జరుగుతున్న కృత్రిమ ఉద్యమాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సొంత జిల్లాలో ఒక్క పరిశ్రమ పెట్టలేని వ్యక్తి మిగతా జిల్లాల్లో ఏం పరిశ్రమలు పెడతారు. పులివెందులలో బస్టాండ్ కట్టలేని వ్యక్తి రాయలసీమకు ఏం బాగుచేస్తారు? సీమలో కలిసి వచ్చే వారిని కలుపుకుని వైసీపీ దుర్మార్గాలపై పోరాడుతాం. సీమ ప్రజల ఆకాంక్షల కోసం, హక్కుల కోసం టీడీపీ రాజీలేనిపోరాటం సాగిస్తుందని కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే

# నలుగురు బీసీ మహిళల మృతి

- రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి
- మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు

అమరావతి,నవంబరు 2(చైతన్యరథం): ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విద్యుత్‌షాక్‌తో నలుగురు మహిళల ప్రాణాలు పోయాయని, దీనికి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా....



అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలం దర్గాహొన్నూరులో విద్యుత్‌షాక్‌తో నలుగురు మహిళావ్యవసాయ కూలీల మృతి బాధాకరం.వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. మృతి చెందిన వారందరూ బీసీ కులానికి చెందినవారే. పొట్ట కూటి కోసం వెళ్లి ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయారు. పాత వైర్లు కావటం వల్ల అవి ట్రాక్టర్‌పై తెగిపడి ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. దీనికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలి, మృతుల ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వటంతోపాటు గాయపడిన వారికి రూ.2 లక్షలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి. విశాఖ ఎల్జీ పాలిమర్స్ ప్రమాదం ఘటనలో చనిపోయిన వారికి ఒక్కొక్కరికి రూ.కోటి ఇచ్చిన ప్రభుత్వం విద్యుత్ షాక్ తో చనిపోయిన బీసీ మహిళలకు రూ.25 లక్షలివ్వలేదా? వరుస విద్యుత్ ప్రమాదాలతో ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎందుకు స్పందించటం లేదు? ఇకనైనా ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని కాల్వ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# కుప్పంలో ప్రజాస్వామ్యం ఖూనీ

**విషపునాగు పడగ కింద ఉన్న రాష్ట్ర ప్రజలు ● జగన్‌రెడ్డి పులివెందులలో గెలవడం కష్టం ● ప్రభుత్వ ఖజానా నిల్, భారతీరెడ్డి ఖజానా ఫుల్**

**జగన్‌రెడ్డి కమిషన్‌లా రాష్ట్ర మహిళా కమిషన్ ● తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత**



అమరావతి, నవంబరు 2(చైతన్యరథం): కుప్పంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె మాటలు యథాతథంగా... జగన్‌రెడ్డి మూడున్నరేళ్లల్లో చేసింది ఏమీలేకపోయినా 175సీట్లు వస్తాయని అంతనమ్మకంగా ఎలా చెప్పగలుగుతున్నారా అన్న అనుమానం సర్వత్రా నెలకొంది. కానీ, నేడు అక్కడదీని వెబావంచలు చేసే విధంగా కుప్పం నియోజకవర్గంలో వైసీపీ నాయకులు మాటలు చూస్తుంటే వాళ్ల విధానం ఇదా అని ప్రజలకు అర్థమైంది. రాష్ట్రంలోని వైసీపీలోకాలా నాయకులందరూ కుప్పం మునిసిపల్ ఎన్నికల్లో నూటి నేసులు పట్టుకొని తిరిగారు. మొన్న కుప్పం మునిసిపల్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన కౌన్సిలర్ల సమావేశంలో కార్పొరేటర్ భర్త మాట్లాడుతూ ఎన్నికల్లో ఒక్కో ఓటుకు రూ.5 వేలు ఇచ్చాం, ఈరోజుకూ వాటికి డబ్బులు రాలేదని చెప్పారు. డబ్బులు పంచి ఎన్నికల్లో గెలిచేందుకే జరిగిందని ప్రజలకు అర్థమైంది. అందుకే నేమో జగన్‌రెడ్డి 175సీట్లు గెలుస్తామని పదేపదే చెబుతున్నారు. ఇన్నాళ్లు వెల్లు నీడలో ఉన్నామని ప్రజలు అనుకున్నారు. కానీ విషపునాగు పడగ కింద ఉన్నామని ప్రజలు తెలుసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు డబ్బులకు అమ్ముడుపోతారని జగన్‌రెడ్డి భావించడం సిగ్గుచేటు.

**ప్రభుత్వ ఖజానా నిల్, భారతీరెడ్డి ఖజానా ఫుల్**

ప్రభుత్వ ఖజానా నిల్, భారతీరెడ్డి ఖజానా ఫుల్. మద్యంవిషయంలో రూ.25వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. వైన్, మైన్,శాండ్, ల్యాండ్‌లో విరివిగా దందాలు చేసుకుంటున్నారు. కేవలం జగన్‌రెడ్డి ఇంట్లో మాత్రమే దోచుకోవాలి,దాచుకోవాలి. పక్క వాళ్లకు కనీసం వాసన కూడా రాకూడదు. 15 తారీఖు ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వడానికి డబ్బుల్లేవు. వచ్చే ఎన్నికల్లో ఓటుకు రూ.10వేలు పెట్టి కొనేందుకు మాత్రం సిద్ధంగా ఉన్నారు. ఎప్పుడు టీ షాపు లాండ్ లు వెతుక్కొని తీసుకొని షాప్ లు వేసుకొని అమ్ముకుంటున్నారు. గడపగడపకు వెళ్లేందుకు ధైర్యం లేదు గాని 175 కి 175 ఎలా వస్తాయి? ప్రతి ఒక్క ఎమ్మెల్యే, మంత్రిని ప్రజలు నిలదీస్తుంటే వారిపై కేసులు పెడుతున్నారు.

కుప్పం నియోజకవర్గంలో దేనికి ఫోలో స్థానంతో చంద్రబాబు ఫోలో ఉంటుంది. కుప్పంని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత చంద్రబాబుది. కుప్పంకి జగన్ రెడ్డి తెచ్చిన ఒక్క పరిశ్రమ పేరు చెప్పే దమ్మున్న ఒక్క వైసీపీ నాయకుడైనా ఉందా? పులివెందులకు నీరిచ్చిన ఘనత చంద్రబాబుది. పులివెందుల నియోజకవర్గంలో ఒక ఎస్సీ మహిళ నాగమ్మ చనిపోతే నిందితుల మీద ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు?

**20వేల మందికిపైగా మహిళలపై అఘాయిత్యాలు**

మూడున్నరేళ్లల్లో 20వేల మందికిపైగా మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు జరిగితే ఏం చర్యలు తీసుకున్నారు? 8వేల మంది రైతుల ఆత్మహత్యలు జరిగాయి. వైసీపీ ఎమ్మెల్యే బాచిరెడ్డి రాజా గన్‌మెన్ ఇబ్బంది పెడుతున్నాడని నేడు సీఎం ఇంటి దగ్గర ఒక మహిళ బ్లేడ్‌తో కోసుకొని ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. జగన్‌రెడ్డిని కలవనివ్వాలని వాళ్ళ నేడు జగనన్నకు చెబుదామంటూ కార్యక్రమం పెట్టడంసిగ్గుచేటు. డబ్బు ఓటు వేసిందన్నాయి, ఎన్ని వచ్చాయి, టీడీపీ నాయకులపై ఎన్ని కేసులు పెట్టారు, టీడీపీ వాళ్లపై ఎన్ని కేసులు పెట్టారు ఇలాంటివి మాత్రమే జగనన్న వింటాడు.పులివెందుల్లో గెలిచేందుకు జగన్‌రెడ్డి ట్రై చేయాలి. పాలన చేతగాక ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారేమోనని ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారు.

ఎమ్మెల్యే అనిరెడ్డి భూమిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేశారని ఫిర్యాదు చేస్తే ఇంత వరకు చర్యలు లేవు. అమరావతి మహిళా రైతులు పాదయాత్రకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తే గర్భం వస్తుందని వైసీపీ నాయకుడు దేవేందర్ రెడ్డి పోస్ట్ పెడితే ఇంత వరకు చర్యలు తీసుకోలేదు? మహిళా కమిషన్ వీరి మీద టీడీపీని ఎందుకు కలవరు? కేవలం భారతీ రెడ్డిపై పోస్ట్ పెడితేనే చర్యలు తీసుకుంటారా? మహిళా కమిషన్ అంటే కేవలం జగన్‌రెడ్డి కమిషనా? మహిళా కమిషనా? మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల మీద టీడీపీ ఫిర్యాదు ఇవ్వాలని మూడు సార్లు ప్రయత్నించినా అవకాశం దొరకలేదు. నేడు ఆడబిడ్డలకు రక్షణ లేదు. ఊరుకో ఉన్మాది ఉన్నారు. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడానికి కారణం తల్లి దండ్రుల పెంపకమని హోం మంత్రి చెప్పడం సిగ్గుచేటని వంగలపూడి అనిత అన్నారు.

# అమరావతికి మద్దతుగా బెజవాడలో న్యాయవాదుల ధర్నా

విజయవాడ(చైతన్యరథం), నవంబర్ 2: అమరావతే రాజధానిగా కొనసాగించాలంటూ బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ అమరావతి రాజధాని అని ఆనాడు అన్నిపార్టీలు అంగీకరించాయి. తర్వాత జగన్మోహన్‌రెడ్డి మాటమార్చి మోసంచేశారని అన్నారు. అమరావతి రైతులు చేస్తున్న పోరాటంలో న్యాయం, ధర్మం ఉన్నాయని తెలిపారు.పాదయాత్రను రాజకీయాలు ఆపాదించి అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. హైకోర్టు అమరావతే రాజధాని అని స్పష్టంగా తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టులో కూడా రైతులకు మద్దతుగానే న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసమే కుల విద్వేషాలు, ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. అమరావతిని రాజధానిగా ప్రకటించి, అసెంబ్లీసాక్షిగా అందరూ ఆమోదంతెలిపారు,దానికి చట్టబద్ధత కూడా కల్పించారు కాబట్టి,అమరావతే ఏపీ రాజధాని అని స్పష్టంచేశారు. జగన్ ప్రభుత్వం రాజధాని మార్చాలంటే.. కేంద్రంలో చట్టాలు మార్చాలని అన్నారు. ఇక్కడ అసెంబ్లీలో తీర్మానం పెట్టి రాజధాని మారింది అంటే చెల్లదు. రాష్ట్ర ప్రజలంతా కూడా అమరావతినే రాజధానిగా కోరుకుంటున్నారని చెప్పారు.జగన్ ప్రభుత్వం రాజకీయ దుర్బుద్ధిమాని.. రాష్ట్రాభివృద్ధిపై దృష్టి పెట్టాలి. అంతిమంగా సర్వోన్నత న్యాయస్థానంలో కూడా న్యాయమే గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ లీగల్‌సెల్ రవీంద్రారెడ్డి, హైకోర్టు సీనియర్ న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్‌పై దుండగుల రెక్కీ!

## జనసైనికుల ఆందోళన • 3రోజులుగా ఫాలో అవుతున్నారు

## ఇంటివద్ద గొడవ కూడా చేశారు • జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 2: జూబ్లీ హిల్స్ లోని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద రెండు రోజుల క్రితం కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు రెక్కీ నిర్వహించారని జూబ్లీ హిల్స్ పోలీస్ స్టేషన్ లో ఆయన వ్యక్తిగత సిబ్బంది ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టించింది. గత రెండు రోజులుగా పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద రెక్కీ కొంతమంది వ్యక్తులు రెక్కీ నిర్వహిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గుర్తుతెలియని కారుతో పవన్ కళ్యాణ్ ను ఫాలో అవుతున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం నుంచి మా అధినేత కు ప్రాణహాని ఉందని అంటున్న జనసేన నేతలు ఆందోళన వ్యక్తంచేశారు. పవన్ కళ్యాణ్ కు భద్రత కల్పించాలని జనసైనికులు డిమాండ్ చేశారు. ఇదిలావుండగా పవన్ కళ్యాణ్ ను గత కొందరిరోజులుగా గుర్తుతెలియని వాహనాలు ఫాలో కావడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




### 3రోజులుగా గొడవ చేస్తున్నారు: మనోహర్

దీనిపై జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... విశాఖ సంఘటన తరువాత పవన్ కళ్యాణ్ ఇల్లు, పార్టీ కార్యాలయం దగ్గర సందేహాస్పదంగా ఉన్న వ్యక్తులు తచ్చాడుతున్నారని తెలిపారు. ఆయన ఇంటి నుంచి బయటకు వెళుతున్నప్పుడు, తిరిగి వస్తున్నప్పుడు వాహనాన్ని అనుసరిస్తున్నారని తెలిపారు. కారులోని వ్యక్తులు పవన్ కళ్యాణ్ వాహనాన్ని నిశితంగా పరిశీలిస్తున్నారు. అలా అనుసరిస్తున్నవారు అభిమానులు ఎంత మాత్రం కాదన్నారు. పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిగత రక్షణ సిబ్బంది ఇదే చెబుతున్నారు. వారి కదలికలు అనుమానించే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. మంగళ, బుధవారాల్లో ద్విచక్రవాహనాలపై అనుసరించారు. సోమవారం అర్ధరాత్రి కూడా ముగ్గురు వ్యక్తులు పవన్ కళ్యాణ్ ఇంటి వద్దకు వచ్చి గొడవ చేశారు. ఇంటికి ఎదురుగా వారు కారు ఆపారు. సెక్యూరిటీ సిబ్బంది నిలువరించబోగా దుండగులు తిరుగా పవన్ కళ్యాణ్ ను దూషిస్తూ గొడవ చేశారని తెలిపారు. సిబ్బందిని రెచ్చగొట్టడానికి ప్రయత్నించారు. అయినా సిబ్బంది సంయమనం పాటించారని తెలిపారు. ఈ సంఘటనను వీడియో సహా జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుతోపాటు సెక్యూరిటీ సిబ్బంది అందజేశారని చెప్పారు. రాష్ట్ర పరిణామాల నేపథ్యంలో పవన్ కళ్యాణ్ కు ప్రభుత్వం పటిష్టమైన భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# వైకాపా నేతలపై చర్యలు తీసుకోండి

## ధర్మవరం తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్

ధర్మవరం (చైతన్యరథం), నవంబర్ 2: గ్రామాల్లో తెలుగుదేశంపార్టీ సానుభూతిపరులను వైకాపా నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దౌర్జన్యాలు చేసి దాడులకు పాల్పడుతున్నారని ధర్మవరం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం బత్తలపల్లి మండలం లోని తంబాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త సాకే శివశంకర్‌ను చెందినవారు బావ లను. పూర్తిగానే కాకుండా... దౌర్జన్యం చేసి దాడులకు పాల్పడ్డారని తెలిపారు. ఈ విషయం పై వైకాపా నేతలు దాడిచేసి గాయపడిన టిడిపి కార్యకర్త బాధితుడు సాకే శివశంకరుని వెంటపెట్టు కొని బత్తలపల్లి పోలీస్‌స్టేషన్‌కి వెళ్లారు. ధర్మవరం రూరల్ సీఐ మన్సూరుద్దీన్‌తో చర్చించారు. గ్రామంలో తెలుగుదేశంపార్టీకి చెందిన శివశంకర్‌ని లోకు బావ లను పూర్తిగానే కాకుండా వైకాపా నేత స్థానిక సర్పంచ్ జయచంద్రారెడ్డి అతని అనుచరులు దాడులు చేస్తున్నారని వివరించారు. దాడులు చేసిన వారిని ఇంతవరకు అరెస్టు చేయలేదని.. వెంటనే అరెస్ట్ చేయాలని పరిటాల శ్రీరామ్ డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ గ్రామాల లో ఎప్పుడు ఫ్యాక్షన్ ప్రోత్సహించలేదని వైకాపా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి గ్రామాల్లో కక్షలు రేపుతోందని విమర్శించారు.



# సమస్యలపై ప్రశ్నిస్తే చెంచాలతో తిట్టిస్తారా?

## ఎమ్మెల్యే కేతిరెడ్డిపై పరిటాల శ్రీరామ్ ఆగ్రహం • ధర్మవరంలో బాదుడే బాదుడు





ధర్మవరం(చైతన్యరథం), నవంబర్ 2: ఈ ప్రభుత్వంపై వాలంటీర్లే విసిగిపోయారు. భూ పంచాయతీలంటే దేశసేవలాగా భావిస్తున్నారు. ధర్మవరంలో ప్రజలు సమస్యలు చెప్పాలంటే భయపడే పరిస్థితి ఉంది. ప్రతిపక్షాలు ఏదైనా మాట్లాడితే.. ఎమ్మెల్యే తన చెంచాలతో తిట్టిస్తున్నారని ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి నిరంకుశ పాలన ఎంతోకాలం సాగదని అన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా ఆయన ధర్మవరం పట్టణంలోని నేసేపేటలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను వివరించారు. చాలా మంది శ్రీరామ్‌తో తమ సమస్యలు చెప్పుకున్నారు. కాలనీల్లో చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కారం కాకపోవడం శ్రీరామ్ ఆశ్చర్యం వ్యక్తంచేశారు. గతంలో ఉన్న ధరలు ప్రస్తుతం ఉన్న ధరలను వ్యత్యాసాన్ని ప్రజలే చెప్పారు. గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లు పరిపూర్తయితే ఉంటే భారం స్వాహారం ఉండేదని.. ఇప్పుడు అసలు కూడా రావడం లేదని శ్రీరామ్‌తో వాపోయారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. ప్రధానంగా ధర్మవరంలో కేంద్ర బిందువుగా నేసే పేటలోనే సమస్యలు ఉంటే ఇక ఎమ్మెల్యే ఎక్కడ సమస్యలు పరిష్కరిస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలు వారి బాధలు వారే పడతారు.. మన పని మనది అనుకుంటున్నారన్నారు. మరోవైపు ధర్మవరంలో ప్రజలు ఏదైనా వచ్చి సమస్యలు చెప్పాలంటే భయపడే పరిస్థితి ఉందన్నారు. వాలంటీర్లు కూడా నేతల తీరుతో విసిగిపోయి.. మాకేంటి పరిస్థితి అనుకుంటున్నారన్నారు. అలాగే ఇక్కడి నేతలు భూ పంచాయతీలు చేస్తూ దబ్బులు వసూళ్లు చేయడమే కాకుండా అదేదో దేశ సేవ చేసినట్లు భావిస్తున్నారని శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై మాలాంటి వారు స్పందిస్తే ఎమ్మెల్యే తన చెంచాలతో వ్యక్తిగత దూషణలు చేయించడం వంటి వాటికి పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజలు మీకు అధికారం ఇచ్చింది పని చేయడానికని.. అలా చేయకపోతే ప్రతిపక్షాలుగా మేం నిలదీస్తూనే ఉంటామని అన్నారు. వైసీపీ నిరంకుశ పాలన ఎక్కువ రోజులు సాగదని శ్రీరామ్ పేర్కొన్నారు.

# 30 గ్రామాలు రాకపోకలు బంద్ అయినా పట్టించుకోరా?

**• చిగిచెర్ల మార్గంలో బ్రిడ్జి నిర్మించండి**

**• చిగిచెర్ల-బత్తలపల్లి బ్రిడ్జిని పరిశీలించిన పరిటాల శ్రీరామ్**

ధర్మవరం(చైతన్యరథం), నవంబర్ 2: 30 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయినా ఈ ప్రభుత్వం పట్టించుకోదా అని ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ప్రశ్నించారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మండలంలో చిగిచెర్ల నుండి బత్తలపల్లికి వెళ్లే మార్గంలో బ్రిడ్జిపై వరద నీరు ప్రవహిస్తుండటాన్ని శ్రీరామ్ పరిశీలించారు. స్థానిక టీడీపీ నాయకులు గ్రామస్థులతో బ్రిడ్జి వద్ద పరిస్థితిని పరిశీలించారు. గత కొన్ని రోజులుగా ఈ ప్రవాహం వలన గత కొన్ని రోజులుగా పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడమే కాకుండా.. ట్రాక్టర్లు, మోటార్లు, ద్విచక్రవాహనాలు కొట్టుకుని పోతున్నాయని గ్రామస్థులు వాపోయారు. అలాగే ఒక వ్యక్తి మరణించినట్లు చెప్పారు. బ్రిడ్జి పరిస్థితిని చూసిన అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇలాంటి చోట్ల చాలా బ్రిడ్జిలు నిర్మించామన్నారు. ప్రస్తుతం వర్షాలు బాగా వచ్చి సంతోష పడాలో లేక ఇలాంటి పరిస్థితి చూసి బాధపడాలో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఇక్కడ ఇంత ఇబ్బంది ఉన్నా నేతలు ఎందుకు స్పందించడం లేదన్నారు. వెంటనే వారు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని.. లేకపోతే టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మేమే బ్రిడ్జి నిర్మిస్తామని శ్రీరామ్ అన్నారు.



# రాష్ట్రాభివృద్ధికి ఎర్రన్నాయుడు సేవలు చిరస్మరణీయం

**మంగళగిరిలో టీడీపీ శ్రేణుల ఘన నివాళులు**



మంగళగిరి (చైతన్యరథం), నవంబర్ 2: కేంద్ర మాజీ మంత్రి,సీనియర్ టీడీపీ నాయకులు దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు 10వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎంఎస్ఎస్ భవన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం ఎర్రన్నాయుడు అందించిన సేవలు మరువలేనివన్నారు. పార్టీకి, చంద్రబాబునాయుడుకు కుడిభుజంలా ఉండి పెన్నిధన్నగా నిలిచిన నేత ఎర్రన్నాయుడు, ప్రజల గుండెల్లో ఆయన చెరగని ముద్ర వేశారని తెలిపారు. ఆయన లేకపోయినా ఆయన వారసులుగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్నాయుడు ప్రజల సమస్యలపై అసెంబ్లీ, పార్లమెంటుల్లో తమ వాణిని వినిపిస్తున్నారన్నారు.ఎర్రన్నాయుడు ఆశయాలకోసం పార్టీ కార్యకర్తలు కృషిచేయాలని అబద్దయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి,నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు ముప్పాళ్ల సత్యనారాయణ, పట్టణపార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు మండలపార్టీ ఉపాధ్యక్షులు కొమ్ము సుకుమార్,మండలపార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్,రాష్ట్ర టీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్,గుంటూరు పార్లమెంట్ టీసీ(సగర) సాధికార సమితి కన్వీనర్ వందేటి విజయశతయ్య, గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు యర్రగుంట్ల భాగ్యారావు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఇబ్రహీం, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, పట్టణ టీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, మండల టీసీసెల్ అధ్యక్షులు కిరాణి అప్పారావు,మండల మైనారిటీసెల్ అధ్యక్షులు షరానీ అబ్దుల్ సుభాని, మండల తెలుగురైతు అధ్యక్షులు గుండాల వీరరాఘవులు, తాడేపల్లి పట్టణ తెలుగుయువత అధ్యక్షులు గుర్రంకొండ నాగేశ్వరరావు, మండల తెలుగుమహిళ అధ్యక్షురాలు గడ్డిపాటి అమర్త, పట్టణ కమిటీ సభ్యులు కారుమూరి మైఖేల్,బైరబోయిన శ్రీనివాసరావు, రూరల్ మండలం కమిటీ సభ్యులు గడదాసు రంగారావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఉప్పాడి పెద్దాబ్బాయి, మందపాటి వీరయ్య, నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శిగోపాల రాఘవ, నియోజకవర్గ ఎస్సీసెల్ అధికార ప్రతినిధి వెలగపాటి విజయం, నియోజకవర్గ అంగన్వాడీ కమిటీ అధికార ప్రతినిధి గడ్డిపాటి తులసి,నియోజకవర్గ టీసీసెల్ కార్యదర్శి వీరేశ్వరరావు,నియోజకవర్గ తెలుగుయువత కమిటీ సభ్యులు అక్కుమాటి రత్నం, గుడివాడ రాజేష్, నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి చింతా వెంకటేశ్వరరావు, నియోజకవర్గ టీసీసెల్ ఐ టీడీపీ కోఆర్డినేటర్ బూరాలి శ్రీనివాసరావు, పట్టణం టీసీసెల్ ప్రధాన కార్యదర్శి నాగయ్య, మండల టీసీసెల్ ప్రధానకార్యదర్శి మీనిగల వెంకటేష్, పట్టణ టీసీ సెల్ కార్యదర్శి ఒడితా వరేష్, మండల తెలుగు మహిళ కార్యదర్శి వి.సునీత, మండల మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ సలీమ్, టీడీపీ సీనియర్ నాయకులు దుక్కుమళ్లస్వామి, కట్టిదోగు వెంకయ్య, షేక్ హుస్సేన్, మోదం పూడి నాగేశ్వరరావు,ఉప్పూరి బాబు, దుద్దు కోటేశ్వరరావు, చింతమూరి చంద్రశేఖర్,బైరబోయిన శివశంకర్, వంగల సదాశివరావు, తాత కోటయ్య, సంబారి సోల్మాన్ రవి,పుల్లా బ్రహ్మం, షేక్ హుస్సేన్ కొత్తపేట, తోట రామారావు, గోపిచేటి కోటేశ్వరరావు, తానం మాణిక్యరావు, చిలక వెంకటేశ్వరరావు, కోడూరి రాంబాబు, మునగంటి చంటి, నమమా సురేష్, మాచిప్పూడి శ్యామ్ బాబు,మోరంపూడి ప్రభాకర్,గోరిజ పూడి ప్రసాద్, కొత్త శ్రీను, సయ్యద్ ఖాదర్ హుస్సేన్, గడ్డిపాటి వెంకటేశ్వరావు, బుర్రదనరాజ్, షేక్ అజామ్ పాల్గొన్నారు.

# గడపగడపలో వైసిపి నేతలపై జనం తిరుగుబాటు

**ప్రశ్నించిన వారిని బూతులు తిట్టిన రవీంద్రనాథ్ రెడ్డి**

కమలాపురం(చైతన్యరథం), నవంబర్ 2: వైఎస్ఆర్ కడప జిల్లా వీరపునాయునిపల్లెలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో.. ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిని ప్రజలు పలు సమస్యలపై ప్రశ్నించారు. సమాధానం చెప్పలేక అసహనానికి గురైన ఎమ్మెల్యే బూతులు తిడుతూ ప్రజలపై మండిపడ్డారు. ఆయన ముఖ్యమంత్రికి స్వయానా మేనమామ. తమ ప్రభుత్వం చేసే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గడపగడపకు కార్యక్రమంలో పర్యటిస్తున్నారు. అయితే తమ ప్రభుత్వం చేసిగొప్పలు చెప్పుకునేందుకు వెళ్లిన ఆయనకు ప్రజల నుంచి తిరుగుబాటు ఎదురైంది.వెళ్లిన ప్రతిచోట ప్రశ్నల వర్షం కురవడంతో.. సహనం సహించిన ఆయన బూతుపురాణం మొదలెట్టారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది. వైఎస్ఆర్ కడప జిల్లా వీరపునాయునిపల్లె మండలంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్నసమస్యలపై పలువురు ప్రశ్నలు అడిగారు. వీటికి సమాధానం చెప్పలేక ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అసహనంతో దుర్భాషలాడారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. ఇది చూసినవాళ్లు స్వయానా ముఖ్యమంత్రి మేనమామే ఇలాప్రవర్తించడం ఏంటని ముక్కున వేలేసుకుంటున్నారు.

**సాయిప్రసాద్ రెడ్డికి చేదు అనుభవం**

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జనం వద్దకు వెళ్లిన ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డికి చేదు అనుభవం ఎదురైంది. ఇంటి పన్ను చెల్లించడంపై ఒక వ్యక్తి ఎమ్మెల్యేను ప్రశ్నించారు. పన్నులు చెల్లిస్తేనే సంక్షేమ పథకాలు ఇస్తారా అని నిలదీశారు. పట్టణంలోని 28వ వార్డులో లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమపథకాలను ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి వివరించారు. చెత్త పన్నుకు రూ. 1800 ఇంటి పన్ను వస్తుందని శ్రీనివాస్ అనే వ్యక్తి ఎమ్మెల్యేను ప్రశ్నించారు.సంక్షేమ పథకాలు వస్తున్నాయి కదాఅని ఎమ్మెల్యే బదులుగా తాము కట్టిన పన్నుల వల్లేకదా పథకాలుఇస్తున్నారని సమాధానం ఇచ్చారు. బాధితుడు ఇంటి,చెత్త పన్నుతగ్గించాలని కోరగా అలా కుదరదని ఎమ్మెల్యే అక్కడనుంచి వెళ్లిపోయారు.

## కార్యకర్త కుటుంబానికి యుఎస్ఏ ఎన్ఆర్ఐ టీడీపీ ఆర్థికసాయం

**మాజీ ఎమ్మెల్యే ఆరుమిల్లి చేతులమీదుగా అందజేత**



తణుకు (చైతన్యరథం), నవంబర్ 2: తణుకు 27 వార్డ్ చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త, మాజీ కౌన్సిలర్ పిట్టా సత్యవతి భర్త పిట్టా బాలరాజు, కుమారుడు వెంకటకృష్ణ హెరాయిన్ వ్యాధితో తీవ్రతరంగా బాధపడుతుండటంతో ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో 25వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. యుఎస్ఏ ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యుడు సుధాకర్ ఈ సాయాన్ని తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ చేతులమీదుగా అందజేశారు. కష్టాల్లో కార్యకర్త కుటుంబాన్ని ఆదుకున్న సుధాకర్, ఆయన మిత్ర బృందాన్ని ఆరుమిల్లి రాధాకృష్ణ అభినందించారు.

# జాతీయం
## NATIONAL NEWS



# ఏడీ 1 క్షిపణి పరీక్ష విజయవంతం

న్యూఢిల్లీ, నవంబరు 2: బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ (బీఎండీ) ఇంటర్‌సెప్టర్ ఏడీ-1 రెండో దశ తొలి పరీక్ష బుధవారం విజయవంతమైంది. బాలిస్టిక్ మిస్సైలని అడ్డుకుని ధ్వంసం చేసే క్షిపణి ఇది. ఒడిశా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం దీవులో ఈ పరీక్షను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్డీవో) నిర్వహించింది. క్షిపణి ఫ్లైట్ పరీక్ష సమయంలో అన్ని వ్యవస్థలు అంచనాలకు అనుగుణంగా పనిచేసినట్లు డీఆర్డీవో పేర్కొంది. మిస్సైల్ ఫ్లైట్ డేటాను నమోదు చేసేందుకు మోహరించిన రాడార్, టెలిమెట్రీ, ఎలక్ట్రో ఆప్టికల్ ట్రాకింగ్ స్టేషన్‌లతో సహా అనేక రేంజ్ సెన్సార్లు దీని పనితీరును ధ్రువీకరించాయని తెలిపింది. ఏడీ-1 అనేది దీర్ఘ శ్రేణి ఇంటర్‌సెప్టర్ క్షిపణి. దీర్ఘ శ్రేణి బాలిస్టిక్ క్షిపణులు, యుద్ధ విమానాలను ఇది సమర్థవంతంగా అడ్డుకుని ధ్వంసం చేస్తుందని రక్షణ మంత్రిత్వ శాఖ వివరించింది.

ఏడీ 1 క్షిపణి పరీక్ష విజయవంతంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. బాలిస్టిక్ క్షిపణి రక్షణ సామర్థ్యాన్ని ఈ ప్రయోగం మరింత బలోపేతం చేస్తుందని ఆకాంక్షించారు. అధునాతన సాంకేతికతలతో కూడిన ప్రత్యేకమైన ఇంటర్‌సెప్టర్ ప్రపంచంలోని చాలా తక్కువ దేశాలలో అందుబాటులో ఉందని తెలిపారు. డీఆర్డీవోను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు.



### ప్రముఖ గాంధేయవాది
## ఇలాబెన్ భట్ కన్నుమూత

అహ్మదాబాద్,నవంబరు 2: ప్రముఖ గాంధేయవాది, మహిళల స్వయంఉపాధి సంస్థ (సేవా (ఎస్ఈడబ్ల్యూఏ)) వ్యవస్థాపకురాలు ఇలాబెన్ భట్ (89) బుధవారం గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆమెకు కుమారుడు మిహిర్, కుమార్తె అమిమయి ఉన్నారు. గతంలో ఆమె సబర్మతి ఆశ్రమ సంరక్షణ, స్మారక ట్రస్ట్(ఎస్ఏపీఎంటీ) చైర్‌పర్సన్‌గా సేవలందించారు. 1933లో జన్మించిన ఆమె సూరత్‌లోని సర్వజనిక్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి, ఎంటీబీ ఆర్ట్స్ కళాశాల నుంచి పట్టభద్రులయ్యారు.

గాంధీజీ ప్రేరణతో, భట్ ఎస్ఈడబ్ల్యూఏను స్థాపించారు. మహిళలకు రుణాలు అందించడానికి 1974లోనే ఆమె సహకార బ్యాంకును ఏర్పాటు చేశారు. భట్ సూక్ష్మ ఆర్థిక సంస్థల ప్రపంచ నెట్‌వర్క్ అయిన ఉమెన్స్ వరల్డ్ బ్యాంకింగ్(డబ్ల్యూడబ్ల్యూబీ)ని స్థాపించారు. దానికి ఆమె 1984-1988 వరకు చైర్‌పర్సన్‌గా ఉన్నారు. రాజ్యసభ సభ్యురాలిగా 1989 వరకు పనిచేశారు. ఆమె ప్రపంచ బ్యాంకు వంటి సంస్థలకు సలహాదారుగా కూడా ఉన్నారు. 2007లో ఆమె మానవ హక్కులు, శాంతిని పెంపొందించడానికి నెల్సన్ మండేలా స్థాపించిన ఎల్డర్స్ అనే గ్రూప్‌లో చేరారు. ఇటీవల ఆమె మహాత్మా గాంధీ స్థాపించిన గుజరాత్ విద్యాపీఠ్ అనే యూనివర్సిటీకి ఛాన్సలర్ పదవికి రాజీనామా చేశారు. ఆమె చేసిన సేవలకు భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది. అలాగే రామన్ మెగసెసే అవార్డు, గాంధీ శాంతి బహుమతిని ఆమె అందుకున్నారు.

# ఢిల్లీలో భారీ స్థాయిలో వాయు కాలుష్యం

- పొంచి ఉన్న దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు
- పాఠశాలలను మూసివేయాలి ఎన్‌సీపీసీఆర్ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 2: ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంత పరిధిలో వాయు కాలుష్యం మరింత పెరుగుతోంది. గాలి నాణ్యత ఇండెక్స్(ఏక్యూఐ) బుధవారం పరమాదకర స్థాయిలో 376గా నమోదైంది. దీంతో ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విధంగా కాలుష్యం పెరుగుతూ రోజులు కొనసాగితే ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల బారినపడే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. దీపావళి నుంచి కాలుష్యం పెరుగుతూ ఉంది. దానికితోడు పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో వ్యవసాయ వ్యర్థాలను కాల్చివేస్తుండడంతో ఢిల్లీలో గాలి నాణ్యత క్షీణిస్తోందని నిపుణులు చెబుతున్నారు.

ఈ నేపథ్యంలో ఢిల్లీలో గాలి నాణ్యత మెరుగుపడే వరకు పాఠశాలలను మూసివేయాలని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఎన్‌సీపీసీఆర్) ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరింది. పిల్లల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని దేశ రాజధానిలో వాయు నాణ్యత మెరుగయ్యే వరకు పాఠశాలలను మూసివేసే విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని ఎన్‌సీపీసీఆర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఒక లేఖ రాసింది. గాలి నాణ్యత క్షీణిస్తున్న నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు. శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్న ప్రమాదం ఉందని హెచ్చరించారు. నగరంలో కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగులు ఇళ్ల నుంచి పనిచేయాలని మంత్రి గోపాల్‌రాయ్ సూచించారు. ప్రైవేటు వాహనాలను వినియోగించవద్దని కోరారు.






## ఐక్యరాజ్యసమితి వాతావరణ సదస్సుకు హాజరుకావాలని రిషీ సునాక్ నిర్ణయం

లండన్: వాతావరణ మార్పులపై చర్య లేకుండా దీర్ఘకాలిక శ్రేయస్సు లేదు. పునరుత్పాదకతలో పెట్టుబడి పెట్టకుండా శక్తి రాదని రిషి సునక్ పేర్కొన్నారు. జెనీవాలో వాతావరణ మార్పులపై జరిగే శిఖరాగ్ర సదస్సుకు హాజరుకావాలని నిర్ణయించినట్లు ఆయన ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

బ్రిటన్ కొత్త ప్రధాని రిషి సునక్ ఈజిప్టులో జరిగే ఐక్యరాజ్యసమితి వాతావరణ సదస్సుకు హాజరుకానున్నట్లు ప్రకటించారు. తొలుత ఆయన ఈ సదస్సులో పాల్గొనేందుకు నిరాకరించడంతో దేశంలో పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. సురక్షితమైన, స్థిరమైన భవిష్యత్తును నిర్మించే గ్లాస్గో వారసత్వాన్ని అందించడానికి నేను వచ్చే వారం COP27కి హాజరవుతానని తెలిపారు. మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ నాయకత్వంలో స్కాటిష్ నగరం వేదికగా జరిగిన COP26 సదస్సులో బ్రిటన్‌ను ఉద్గారాల్లో నెట్ జీరోగా మార్చాలన్న లక్ష్యంతో అప్పట్లో ఒప్పందంపై సంతకం చేశారు. ట్రస్ ఆమెకున్న సందేహంతో ఆయన నిబద్ధతపై సందేహాన్ని వ్యక్తంచేస్తూ COP27కి హాజరుకాకుండా కింగ్ చార్లెస్ IIIని నిరోధించింది.

## కోర్టుకు గైర్హాజరు కావడంపై ఇమ్రాన్ ఖాన్‌ను

# సంజాయిషీ కోరిన పాకిస్థాన్ కోర్టు

ఇస్లామాబాద్: కోర్టుకు ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను అక్కడి న్యాయస్థానం వివరణ కోరింది.మే 25న తన నిరసన ప్రదర్శనలో కోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని సమోదైన అభియోగాలపై పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు వివరణ ఇచ్చేందుకు పాకిస్థాన్ సుప్రీంకోర్టు బుధవారం మరో అవకాశం ఇచ్చింది. ఇస్లామాబాద్ నగరంలోని రెడ్ జోన్‌కు ఆనుకుని ఉన్న డి-చౌక్ వద్ద తన ఆజాదీ మార్చ్ నిరసన చేపట్టడంపై అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించినందుకు 70 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్‌పై కోర్టు ధిక్కారం కింద అభియోగాలు నమోదయ్యాయి. సంబంధించిన ప్రభుత్వ పిటిషన్‌ను కోర్టు విచారిస్తోంది. సిజెపి బండియల్ నేతృత్వంలోని జస్టిస్ ఇజాజుల్ అహ్సన్,జస్టిస్ మునీబ్ అక్తర్, జస్టిస్ యాహ్యా అఫ్రిది, జస్టిస్ మజహర్ అక్బర్ నఖ్వీలతో కూడిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది.ఇమ్రాన్‌ఖాన్ తరపు న్యాయవాదులు కోర్టుకు హాజరుకాకుండా ఎగవేత పద్ధతులు అనుసరించడంపై బెంచ్ కలత చెంది, ఒకానొక సమయంలో పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ నేత ఇమ్రాన్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రధాన న్యాయమూర్తి ఉమర్ అటా బండియల్ కోర్టుకు మాజీ ప్రధానికి నోటీసు జారీ చేయడాన్ని సమర్థించారు. వివరణ కోసం ఇమ్రాన్‌కు మరో అవకాశం ఇస్తున్నామని, ఈ కేసులో న్యాయస్థానం జాగ్రత్తగా, ఓపికగా వ్యవహరిస్తోందని ఆయన అన్నారు. కోర్టు వద్ద ఉన్న అంశాల ప్రకారం ఇమ్రాన్ ఖాన్‌కు నోటీసులివ్వాలని, ఇంకా వివరణ ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నామని తెలిపారు. చివరగా, నవంబర్ 5లోగా తన సంతకాలతో కూడిన వివరణాత్మక సమాధానం ఇవ్వాలని ఇమ్రాన్ ఖాన్‌ను ఆదేశించిన కోర్టు విచారణను వాయిదా వేసింది. నిర్ణీత ప్రదేశాల్లోనే నిరసన ర్యాలీ నిర్వహిస్తామని తమ పార్టీ ఇచ్చిన హామీల గురించి తనకు తెలియదని ఖాన్ గతంలో ఇచ్చిన సమాధానంతో కోర్టు సంతృప్తి చెందలేదు. అంతకుముందు మే 25 నాటి ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు క్రికెటర్‌గా మారిన రాజకీయవేత్తపై కోర్టు ధిక్కార చర్యలను ప్రారంభించినందుకు ప్రభుత్వం అంతర్గత మంత్రిత్వశాఖ ద్వారా గత వారం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఖాన్, అతని మద్దతుదారులు డి-చౌక్ వైపువెళ్లకుండా ఉండాలన్న కోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు.



# బ్రెజిల్‌లో బోల్సోనారో మద్దతుదారుల ర్యాలీలు

## 51శాతం ఓట్లతో గెలిచినా లూలూ ఎన్నికపై ప్రతిష్టంబన

బ్రెజీలియా: ఇటీవల బ్రెజిల్ లో జరిగిన ఎన్నికల్లో వామపక్ష నేత లూలా విజయం తర్వాత నెలకొన్న పరిణామాలపై జోక్యం చేసుకోవాల్సిందిగా బోల్సోనారో మద్దతుదారులు బ్రెజిల్ మిలిటరీని కోరారు. జనవరి 1న అధ్యక్ష పదవిని చేపట్టేందుకు లూలా సిద్ధంగా ఉన్నప్పటికీ అధికారికంగా ప్రస్తుత అధ్యక్షుడు బోల్సోనారో ఫలితాన్ని అంగీకరించలేదు. లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా ఎన్నిక తర్వాత సాయుధ దళాల జోక్యానికి బ్రెజిల్ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో మద్దతుదారులు బుధవారం ర్యాలీలు నిర్వహించారు. లూలా దాదాపు 51% ఓట్లను గెలుచుకున్నారని ఆ దేశ ఎన్నికల అధికారి ఆదివారం తెలిపారు. సావో పాలో,రియో డి జనీరోలోని బోల్సోనారో మద్దతుదారులు బుధవారం ర్యాలీలకు నాయకత్వం వహించారు. బ్రెజిల్ దేశపు పసుపు,ఆకుపచ్చ జెండాను తమ భుజాలపై ధరించి కొమ్ములు ఊదుతూ లూలా వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ పరిస్థితిలో సైన్యం జోక్యం చేసుకుంటుందని మేము ఆశిస్తున్నాము, ఆ ఎన్నికలు మోసపూరితమైనవని మాకు తెలుసు అని సావో పాలో ఆర్మీ బ్యారక్‌ల ప్రవేశ ద్వారం వద్ద జరిగిన ర్యాలీలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి రెనాల్డో డాసిల్వా పేర్కొన్నారు.

మొత్తం తొమ్మిది రాష్ట్రాలకు చెందినవారు రాజధాని బ్రెసిలియాలోని బ్యారక్‌ల వద్ద ఇలాంటి ర్యాలీలు నిర్వహించారు. ప్రస్తుత అధ్యక్షుడు బోల్సోనారో మాజీ ఆర్మీ కెప్టెన్. 2018 ఎన్నికల నుండి సైన్యంతో బలమైన సంబంధాలను పెంచుకున్నాడు. కొంతమంది ఉన్నతాధికారుల సానుభూతిని ఆయన పొందాడు. తాజాగా అధ్యక్షుడిగా ఎన్నికైన లూలా సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపినందుకు 1970 లలో జైలు పాలయ్యాడు. దేశాన్ని ఆర్థిక అస్తవ్యస్తంగా మార్చిన నియంతృత్వ పాలకులకు సాయుధ దళాలు అండగా నిలుస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

2018లో బోల్సోనారో ఎన్నికల ప్రచారంలో రిటైర్డ్ అశ్విక దళ జనరల్‌పాలో చాగస్ మాట్లాడుతూ సైనికులకు వారి విధి ఏమిటో బాగా తెలుసు, రాజ్యాంగం వారిని రాజకీయాల్లో జోక్యం చేసుకోవడానికి అనుమతించదని పేర్కొన్నారు. బోల్సోనారో మాజీ ప్రతినిధి జనరల్ ఒటావియో రెగో బారోస్ బుధవారం ప్రచురించిన ఒక కాలమ్‌లో తమ మనోగతాన్ని వెల్లడిస్తూ ఎన్నికల్లో ఓడిపోయిన వారు బ్రెజిల్ భవిష్యత్తు గురించి ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. బాధ్యతలేని సమూహాలు ఇప్పటికీ రెచ్చగొట్టడం, తప్పుడు సమాచారంతో దేశాన్ని అస్థిరపరచడానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు



## ఎర్రన్నాయుడు లేని లోటు తీర్చ లేనిది : మాదినేని ఉమామహేశ్వరనాయుడు



**కళ్యాణదుర్గం (చైతన్యరథం) నవంబరు 02:** దివంగత టీడీపీ నేత, మాజీ కేంద్ర మంత్రి ఎర్రన్నాయుడు లేని లోటు తీర్చలేనిదని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు వ్యాఖ్యానించారు. ఎర్రన్నాయుడు వర్ధంతిని కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎన్టీఆర్‌భవన్‌లో శ్రేణులు నిర్వహించారు. ఎన్టీఆర్ ఆదర్శాలకు ఆకర్షితుడై పార్టీలో బలమైన బీసీ నేతగా ఎర్రన్నాయుడు ఎదిగారని అన్నారు. ఢిల్లీలో సైతం తెలుగువాడి వాణి వినిపించడంలో ఎర్రన్నాయుడు ముందుడేవారని, ఆయన చేసిన సేవలు రాష్ట్రానికి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్తపన్నుపై తిరగబడండి

: గోవర్ధన్ రెడ్డి పిలుపు




**కడప, (నవంబర్ 2):** చెత్త పన్ను కట్టక వసూళ్లకు వచ్చే వారిపై తిరగబడి దుమ్ము దులపాలని, అండగా మేముంటామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి ప్రజలకు సూచించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఎవ్వరూ ఊహించని రీతిలో రకరకాల పన్నులు వసూలు వేస్తూ ప్రజల నడ్డి విరుస్తుందని ఆయన మండిపడ్డారు. ఇంటి పన్ను, నీటి పన్ను, వాణిజ్య దుకాణాల వ్యాపారాన్ని బట్టి పన్ను, కాక దుకాణాలకు లైసెన్సుల పన్ను, ఖాళీ జాగాలపై పన్ను, చెత్తపై పన్నులు చెల్లించాలని సచివాలయ వాలంటరీలు, కార్పొరేషన్ సిబ్బంది ప్రజలను వేధించి పీడిస్తున్నారని మండిపడ్డారు. చెత్తపై పన్ను ప్రభుత్వానికి జగన్ బినామీలకా అని ప్రశ్నించారు. ఇంటింటి చెత్త సేకరణకు వచ్చే వాహనం ప్రభుత్వానికి సంబంధించినది కాదని ఆయన తేల్చి చెప్పారు. ఎవరికి లాభం చేకూర్చేందుకు ఈ చెత్త పన్ను విధానం తీసుకువచ్చారని నిలదీశారు. ఈ ప్రభుత్వ పాలనపై ప్రజలు అశ్యహించుకుంటున్నారన్న విషయం ఆ పార్టీ నేతలు గ్రహించాలన్నారు. తెలుగుదేశం పాలనలో ఏనాడు ప్రజలపై భారం పడనీయలేదని ఆయన అన్నారు. ప్రజలపై పన్నులభారం మోపిన ఈ ప్రభుత్వానికి పోయేకాలం దగ్గరలో ఉందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిలాని భాష, జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్ధన్, సుధాకర్ యాదవ్, కాసిం, ఆంజి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఆస్తుల కబ్జాకే మూడుముక్కలాట

- ఏపీకి అమరావతే శాశ్వత రాజధాని

: కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు (చైతన్యరథం) నవంబరు 02:** ఉత్తరాంధ్ర, విశాఖ ఆస్తుల కబ్జాకే మూడుముక్కలాటకు జగన్‌రెడ్డి తెరతీశారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మాజీ కేంద్రమంత్రి టీడీపి మాజీ పొలిట్‌బ్యూరో సభ్యులు కింజరాపు ఎర్రన్నాయుడు వర్ధంతి పురస్కరించుకొని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ బీసీలకి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నాలుగు సార్లు లోక్ సభ సభ్యునిగా ఎన్నికయ్యి కేంద్రమంత్రిగా రాష్ట్రానికి ఎన్నో నిధులు, సంస్థలను తీసుకువచ్చి రాష్టాన్ని అభివృద్ధి చేయడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. బీసీలకి ఆదర్శవంతమైన నాయకుడిగా సేవ ప్రథమ ఉద్దేశంగా వీరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కూడా ఎన్నో సేవాకార్యక్రమాలు చేసి ఉత్తరాంధ్ర ప్రజల మనస్సులో చెరగని ముద్ర వేసుకున్నారని, బీసీలను టీడీపీ పార్టీకి చేరువ చేయటంలో కృషి చేసారని, ఎర్రన్నాయుడు అకాల మరణం పార్టీకి తీరని లోటున్నారు.

### ఏపీకి అమరావతే శాశ్వత రాజధాని

టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రవీంద్ర మాట్లాడుతూ అమరావతి రైతుల పాదయాత్రపై హైకోర్టు తీర్పు వైసీపీ ప్రభుత్వానికి పెద్ద గుణపాఠమని, పాదయాత్రని అడ్డుకునే సంస్కృతి మంచిది కాదని రాజధాని మార్చడం జగన్మోహన్ రెడ్డి వల్ల కాదని, అలాగే అమరావతి అనే రాజధానిని ఎన్ని కోర్టులకి వెళ్లినా మార్చలేరని 25 జిల్లాల ప్రజల కోసం రైతుల స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని, ఇది ఒక సామాజిక వర్గానికి సంబంధించిన అంశం కాదని ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల వారు ఎక్కువ శాతం భూములు ఇచ్చారని, అటువంటి రాజధానిని అడ్డుకునే ప్రక్రియ మంచిది కాదని అన్నారు. అలాగే సొంత బాబాయి హత్య కేసుని ఛేదించి నిందితులని అరెస్టు చేసి తన సొంత చెల్లికి న్యాయం చేయాలని, సొంత చెల్లెలికి న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్ర ప్రజలకు ఏమి న్యాయం చేస్తారని జగన్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో సొంత పార్టీకి చెందిన ఎంపీ భూకబ్జాలు చేస్తున్నారని అదే పార్టీకి చెందిన ఒక ఎంపీ ఆరోపిస్తున్న కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని అటువంటి వారికి రాజధాని అమరావతిపై మాట్లాడే అర్హత లేదన్నారు. అమరావతి రైతుల చేస్తున్న పోరాటానికి టీడీపీ ఎప్పుడు అండగానే ఉంటుందని, రాబోయేది టీడీపీ ప్రభుత్వమని అమరావతే ఆంధ్రప్రదేశ్‌కి శాశ్వత రాజధాని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల మ్యాని, కనపర్తి శ్రీనివాస్, ఎలుక వీరాంజనేయులు, మానుకొండ శివ ప్రసాద్ , దామచర్ల శ్రీనివాస్, షేక్ లాల్ వజీర్, కసుకుర్తి హనుమంత రావు, తెర్లగొర్ల అప్పారావు యాదవ్, పాకలపాటి శ్రీకాంత్, నిమ్మల శేషయ్య, లంకా మాధవి, ధర్మ తేజ, నిమ్మగడ్డ ప్రమీల, కామినేని చంద్ర, షేక్ జాన్ సైదా, షేక్ కాలేశా వలి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సిక్కోలు సింహం ఎర్రన్నాయుడుకు విశాఖ నేతల నివాళి




**విశాఖ (చైతన్యరథం) నవంబరు 02:** చిరస్మరణీయుడు ఎర్రన్నాయుడు అని విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఎర్రంనాయుడు పదవ వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ శాసన సభ్యుడిగా కేంద్ర మంత్రిగా ప్రభుత్వ పథకాలు సేవలు ప్రజలకు అందే విధంగా కృషి చేశారని అని అన్నారు. పార్టీలకు అతీతంగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. బీసీల నుండి ఒక కేంద్ర మంత్రిగా పనిచేసిన ఘనత ఎర్రమడికే దక్కుతుందన్నారు. తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని బీసీ నాయకుడిగా ప్రజలందరితో మమేకమై వారి సాధకం బాధలను స్థానిక సమస్యలను తెలుసుకొని పార్టీలకు అతీతంగా ఆయన చేసిన సేవలు కొనియాడారు. భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోరాడ రాజబాబు మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా ఎర్రన్నాయుడు అందరి వాడని, అందరి మనస్సులో ముద్ర వేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు,జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పిలా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర పార్టీ కార్యదర్శిలు లోడగల కృష్ణ, బొండా జగన్, కార్పొరేటర్లు రౌతు శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీను, గొలగాని వీరరావు బుజ్జి, గళ్ళ చిన్న, మొల్లి ముత్యాలు, గోడి విజయలక్ష్మి, శరగడం రాజశేఖర్, పీవీ నరసింహ, జిల్లా పార్టీ నాయకులు తమ్మిన విజయ్ కుమార్,సర్వసిద్ధి అనంతలక్ష్మి, ఎల్ వి స్వామి , మొల్లి లక్ష్మణరావు,ముక్కా కిషోర్, గోడినరసింహచారి, మీడియా కో ఆర్డినేటర్ గోపాలరెడ్డి, టీడీపీ రాజు, పొడుగు కుమార్, చింతలపూడి సత్యనారాయణ,మొర్త రాజారావు మరియు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు,

# రాష్ట్ర ప్రజలపై జగన్‌రెడ్డి బాదుడే బాదుడు

● తెనాలిలో జన జాగృతి యాత్ర చేపట్టిన ఆలపాటి రాజా



**తెనాలి (చైతన్యరథం) నవంబరు 02:** జగన్‌రెడ్డి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్విరామంగా ముందుకు సాగుతోందని, మరీ ముఖ్యంగా విద్యుత్ ఛార్జీలపై విపరీతంగా బాదుతున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మంత్రి ఆలపాటి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గత మంగళవారం స్థానిక 23వ వార్డులో నిర్వహించిన జన జాగృతి యాత్రలో ఆయన పాల్గొన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలనను ఎండగడుతూ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ... జగన్‌రెడ్డి ప్రభుత్వం గత మూడున్నరేళ్లలో ప్రజలపై అనేక భారాలు మోపడంతో పాటు, నిత్యావసరాల ధరలు భారీగా పెంచిందన్నారు. చంద్రబాబు హయాంలో ప్రజలపై ఎలాంటి ఛార్జీల భారం మోపలేదని, ఒక్క నిమిషం కూడా కరెంట్ కోతలు లేవని వెల్లడించారు. కానీ, జగన్‌రెడ్డి పాలనలో మొదటి నెల నుంచే ప్రజలపై భారాలు మోపుతున్నారని అన్నారు. ముఖ్యంగా విద్యుత్ ఛార్జీలను పరిశీలిస్తే, ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై పెనుభారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో రూ.15 నుంచి రూ.20 వరకు కూడా పెట్టి విచ్చలవిడిగా విద్యుత్ కొనుగోలు చేశారని, ఈ అదనపు కొనుగోలు భారాన్నంతా ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై మోపుతున్నారని వెల్లడించారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా సర్వనాశమైందని, టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

● కలెక్టర్ వినతిపత్రం అందజేసిన సోమిశెట్టి, బి.వి జయనాగేశ్వరరెడ్డి



**కర్నూలు (చైతన్యరథం) నవంబరు 02:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుదులైన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలకు పంట పెద్దఎత్తున దెబ్బతినడంతో పాటు... నకిలీ విత్తనాల వలన అన్నదాత తీవ్రంగా నష్టపోతున్నాడని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాలు, నకిలీ మందులు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నా ఇప్పటి వరకు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వెంటనే చర్యలు తీసుకోని ఎకరాకు రూ.30వేలు పరిహారం వచ్చే చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బి.వి జయనాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఎర్రన్న వర్ధంతి



**విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 02:** బడుగు బలహీనవర్గాలకు అండగా నిలిచిన సిక్కోలు ముద్దు బిడ్డ, మాజీ కేంద్ర మంత్రి వర్యులు కింజరాపు ఎర్రన్నాయుడు పదవ వర్ధంతిని టీడీపీ శ్రేణులు విజయవాడలో ఘనంగా నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎర్రన్నను స్మరించుకుంటూ నేతలు నివాళులర్పించారు. ఈసందర్భంగా పశ్చిమ నియోజకవర్గం టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు నమ్మి భాను ప్రకాష్ మాట్లాడుతూ ఎర్రన్న నాయకత్వం నేటి తరానికి ఆదర్శమని, పార్టీలో అంచెలంచెలుగా ఆయన ఎదిగిన తీరు, ప్రజల పట్ల నిబద్ధత, పార్టీకి ఢిల్లీలో అండగా నిలిచిన ఆయన పనితీరు ఎంతో గొప్పదన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఆయన అందించిన సేవల రూపంలో మనలో ఇంకా జీవించే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో బి.వి మోహన్‌రెడ్డి జయంతి

● నివాళులర్పించిన జయనాగేశ్వరరెడ్డి



**ఎమ్మిగనూరు (చైతన్యరథం) నవంబరు 02:** ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,మంచికి మానవత్వానికి మారుపేరుగా ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన స్వర్గీయ బి.వి మోహన్ రెడ్డి 73వ జయంతిని ఎమ్మిగనూరు పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక టీడీపీ కార్యాలయంలో బి.వి మోహన్‌రెడ్డి చిత్రపటానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వి జయనాగేశ్వరరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ... ప్రజల కోసం ఆయన చేసిన సేవలు కొనియాడారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశమైందని, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే మన లక్ష్యం కావాలని శ్రేణులకు జయనాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్ యార్డ్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

● టీడీపీ నేతల డిమాండ్



**విశాఖ (చైతన్యరథం) నవంబరు 02:** రాంబిల్లి మండలం నావెల్ డాక్ యార్డ్ నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీడీపీ శ్రేణులు డిమాండ్ చేశారు. నిర్వాసితులు చేపట్టిన నిరసన దీక్షకు బుధవారం ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దతు పలికారు. సమస్యలు పరిష్కరించాలని లేందటే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని పలువురు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటరీ పార్టీ ప్రెసిడెంట్ బుద్ధ నాగ జగదీష్, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, మండల పార్టీ అధ్యక్షులు వసంతవాడ దినబాబు, రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఈ యొక్క ధర్నాకు మద్దతుగా నిలిచారు. నిర్వాసితులకు న్యాయం జరిగేంత వరకు తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందని అవసరమైతే ఈ యొక్క ధర్నాని పెద్ద ఎత్తులో చేపట్టి కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకువెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## జీ.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



పల్నాడు (చైతన్యరథం) నవంబరు 02: జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజల్ని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, నిత్యావసరాల ధరల నుంచి విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ బస్‌ఛార్జీలు పెంచుతూ ప్రజల్ని నిత్యం దోచుకుంటున్నారని వినుకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జీ.వీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బొల్లాపల్లి మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నాయుడుపాలెం, సంగినీడిపాలెం గ్రామములో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగన్‌రెడ్డి దోపిడీ పాలనను ప్రజలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్రాభివృద్ధి సర్వనాశనం చేస్తున్న జగన్‌రెడ్డికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రన్నకు కోడెల శివరామ్ నివాళులు



సత్తెనపల్లి (చైతన్యరథం) నవంబరు 02: ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మరియు మాజీ కేంద్ర మంత్రివర్యులు కింజరాపు ఎర్రన్నాయుడు 10వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి నియోజకవర్గ టీడీపీ నేత కోడెల శివరామ్ నివాళులర్పించారు. పార్టీలో క్రమ శిక్షణ కలిగిన నాయకుడిగా ఎర్రన్నాయుడు ఎంతో సేవ చేశారని, అలాంటి మహానేత మనకు దూరం కావడం ఎంతో బాధాకరమన్నారు. ఎర్రన్న సేవలు చిరస్మరణీయమన్నారు.

## ఎర్రన్న స్ఫూర్తి మనకు ఆదర్శం : బచ్చుల

● నివాళులర్పించిన గన్నవరం టీడీపీ నేతలు, కార్యకర్తలు



గన్నవరం (చైతన్యరథం) నవంబర్ 02: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు వర్ధంతి కార్యక్రమం గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రం నాయుడు చిత్రపటానికి బచ్చుల అర్జునుడు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం, పార్టీ అభివృద్ధి కోసం, చివరివరకు ఆయన కృషి చేశారని, బడుగు బలహీన వర్గాల అందరిని ఐక్యం చేసి తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచే విధంగా ఆయన తయారు చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ఆయన ఏస్ఫూర్తితో అయితే పనిచేశారో అదే స్ఫూర్తితో అదే లక్ష్యంతో మనందరం కూడా పనిచేయాలని, తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావటం, బడుగు బలహీన వర్గాల అందరికీ అభివృద్ధి చేయడమే ఎర్రన్నాయుడికి మనం అందించే నిజమైన నివాళులు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దండు సుబ్రహ్మణ్య రాజు, చిరుమామిళ్ల సూర్యం, కోనేరు సందీప్, మజ్జిగ నాగరాజు, తంగిరాల శ్రీనివాసరావు, నెరసు శ్రీకాంత్, గున్న రామకృష్ణ, మోదుగమూడి సత్యనారాయణ, బోడపాటి రవికుమార్, కంభంపాటి లక్ష్మి మండవ రమ్యకృష్ణ, తంగిరాల సరిత, బొమ్మదేవర సత్యనారాయణ రావు, నితీష్, చెన్నుబోయిన మల్లికార్జునరావు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో ఎర్రన్నకు నివాళులు



పెనమలూరు (చైతన్యరథం) నవంబరు 02: ఉత్తరాంధ్రకు చెందిన మహోన్నతనేత, వెనుకబడిన సామాజిక వర్గాల అభ్యున్నతికి ఆజన్మాంతం ఎంతో కృషి చేసి, మచ్చలేని స్వచ్ఛమైన రాజకీయ నేపథ్యంతో జాతీయ స్థాయిలో ఎంతో పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న స్వర్గీయ కింజారపు ఎర్రంనాయుడు 10వ వర్ధంతిని పెనమలూరులో టీడీపీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రంనాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బోడె ప్రసాద్ ఎర్రన్నాయుడుకు నివాళులర్పించిన ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

## తెలుగువారికి వన్నె తెచ్చిన వ్యక్తి ఎర్రనాయుడు

● నివాళులర్పించిన మాచర్ల టీడీపీ నేతలు



మాచర్ల (చైతన్యరథం) నవంబరు 02: ఢిల్లీలో తెలుగువాడి గొంతును బలంగా వినిపించిన నేత, ఎంపిగా, కేంద్రమంత్రిగా తెలుగువారికి వన్నె తెచ్చిన నాయకుడు ఎర్రనాయుడు అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం ఎర్రంనాయుడు వర్ధంతిని పురస్కరించుకుని మాచర్లలో టీడీపీ శ్రేణులు ఎర్రన్నకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ పటిష్ఠతకు ఎనలేని కృషి చేసిన సిక్కోలు ముద్దు బిడ్డ ఎర్రంనాయుడు సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

● ఇంకా ఎన్ని రోడ్డు ప్రమాదాలు జరగాలి?

ఎంత మంది ప్రాణాలు పోవాలి? : మాలేపాటి సుబ్బానాయుడు



కావలి (చైతన్యరథం) నవంబర్ 02: కావలి రూరల్ మండలం, ఆముదాలదిన్నె పంచాయతీ కొనదిన్నె గ్రామానికి చెందిన జంపాని నారాయణ, కోసూరి వెంకయ్య ద్విచక్ర వాహనంపై తుమ్మలపెంట రోడ్డు నుండి కావలి శివాలయంకి వస్తున్న సమయంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలు కారణంగా బైక్ యాక్సిడెంట్ అయ్యింది. ఈ ఘటనలో జంపాని నారాయణ అక్కడికక్కడే మృతి చెందగా, కోసూరి వెంకయ్యకు తీవ్ర గాయాలైయ్యాయి. విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆసుపత్రికి వెళ్లి జంపాని నారాయణకు నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అక్కడే నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం చేపట్టమని మేము ఎన్నిసార్లు మొత్తుకున్నా ఈ వైసీపీ ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని, ఫలితంగా తరుచు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో కనీసం ఒక్క రహదారి నిర్మాణం కూడా చేపట్టాలేదని, రోడ్లు అస్తవ్యస్తంగా ఉంటే కనీసం పట్టించుకునే వారే లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట్రావు, పార్టీ ముఖ్య నాయకులు ఉప్పాల మాలకొండయ్య, రూరల్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షులు అహ్మద్, ప్రధాన కార్యదర్శి రఫీ, జంపాని శ్రీను, ఉప్పాల శ్రీనివాసులు, దాసు, చక్రపాణి, తుమ్మలపెంట గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మోర్ల సురేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఎర్రంనాయుడుకు పల్నాడు టీడీపీ నేతల నివాళి



పల్నాడు (చైతన్యరథం) నవంబరు 02: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు వర్ధంతి కార్యక్రమం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రంనాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం, పార్టీ అభివృద్ధి కోసం, చివరి వరకు ఆయన కృషి చేశారని, బడుగు బలహీనవర్గాల అందరిని ఐక్యం చేసి తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచే విధంగా ఆయన తయారు చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ఆయన ఏస్ఫూర్తితో అయితే పని చేశారో అదే స్ఫూర్తితో అదే లక్ష్యంతో మనందరం కూడా పనిచేయాలని, తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావటం, బడుగు బలహీన వర్గాల అందరికీ అభివృద్ధి చేయడమే ఎర్రన్నాయుడు గారికి మనం అందించే నిజమైన నివాళులు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు పూదోట సునీల్, సీనియర్ నాయకులు డాక్టర్ కడియాలా లలిత్, కొట్టా కిరణ్, రాపర్ల జగ్గారావు, కోసూరి వీర రాఘవులు, కుమ్మేత కోటిరెడ్డి, బాలరాజు, కనుమూరి లక్ష్మి, షేక్ రఫీ, మేడబలిమి నవీన్, తిరుమలకొండ నరసింహారావు, ఉమర్, రామకృష్ణ, బడే బాబు, విజయ్, పూదోట వంశీ, రమేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవనిగడ్డలో ఎర్రన్నాయుడుకు నివాళి



అవనిగడ్డ (చైతన్యరథం) నవంబరు 02: అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం కింజరాపు ఎర్రమనాయుడు చిత్రపటానికి మండలి బుద్ధ ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అను నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం... ప్రజాప్రగతి కోసం శ్రమించి, తన కంఠంతో చట్టసభలలో తెలుగు ప్రజావాణిని బలంగా వినిపించిన ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ మాజీ కేంద్ర దివంగత ఎర్రన్నాయుడు అని పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘువ, మండలి రామ్మోహన్రావు, బచ్చు రఘునాథ్, బావిరెడ్డి వెంకటేశ్వరరావు, తోట రాంబాబు, పులిగడ్డ నాంచారయ్య, చెన్ను గాంధీ, కోట సాయి, దాసరి శ్రీను, తుంగల శ్రీను, కొల్లూరి ఇమానియాల్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటును నమోదు చేసుకోవాలి

- జమ్మలమడుగులో భూపేష్‌రెడ్డి పిలుపు



జమ్మలమడుగు (చైతన్యరథం) నవంబరు 02: నియోజకవర్గంలో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటును నమోదు చేసుకోవాలని జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చదిపిరాళ్ళ భూపేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఎర్రగుంట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రాబోవు పశ్చిమ రాయలసీమ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మద్దతు ఇవ్వాలన్నారు. నిరుద్యోగుల సమస్యలపై పోరాడలన్నా, వారికి అండగా నిలవాలన్నా విధాన పరిషత్‌లో టీడీపీ బలంగా ఉండాలన్నారు. 2019 అక్టోబర్ మాసానికి డిగ్రీ, ఇంజనీరింగ్, డిగ్రీకి సమానమైన డిప్లొమా, ఓపెన్ డిగ్రీ, ఎంబీబియన్, అగ్రికల్చర్, ఆయుర్వేదిక్, పూర్తి చేసినవారు అర్హులన్నారు. కావున ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. నవంబర్ 7వ తేదీ ఓటు నమోదు కొరకు చివరి తేదీ అని వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండలం తెలుగుదేశం పార్టీ బాద్యులు మోహన్‌రెడ్డి, సంజీవరెడ్డి, పెద్దశేట్ బయపురెడ్డి, రమేష్‌రెడ్డి, బియ్యం బాషా, నేతాజీ భాష, ఇమామ్ సాబ్, మల్లేష్, ట్రైలర్ మాబు, షరీఫ్, కొండారెడ్డి, రాంప్రసాద్, కుమార్ రాజా, ఈశ్వరయ్య, సురేష్ నాయుడు, సంతోష్ రెడ్డి, మహేష్ రెడ్డి, వల్లెపు సుధాకర్, సుబ్బారాయుడు, ఓబులేసు, శ్రీనివాసులరెడ్డి, రామకృష్ణ రెడ్డి, దామోదర్ రెడ్డి, చెన్నా రెడ్డి, బాలరాజు, నాగభూషన్ రెడ్డి, సంతోష్, ప్రభుధానం రవి వరకుమార్, షరీఫ్ అబ్దుల్ షరీఫ్, వీరేంద్రారెడ్డి, రామకృష్ణ రెడ్డి సుబ్బారెడ్డి, బసిరెడ్డి పుల్లయ్య, వీరి వెంకటేష్, రంగా రెడ్డి, గౌస్, సింగపూర్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో గ్రామాభివృద్ధి శూన్యం

- బాదుడే బాదుడులో ధూళిపాళ్ళ నరేంద్ర



పొన్నూరు (చైతన్యరథం) నవంబరు 02: జగన్‌రెడ్డి మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని గ్రామాలాభివృద్ధి సూన్యమైందని, ఫలితంగా చిన్న చిన్న గ్రామాల్లో సైతం ఫ్యాక్షన్ తరహా గొడవులు జరగడం బాధాకరమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, సీనియర్ నేత ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ వ్యాఖ్యానించారు. బుధవారం పెదకాకాని మండలం నంబూరులో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ... జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక డీజల్, నిత్యావసర వస్తువులు, కరెంట్ బిల్లులు, గ్యాస్, ఇసుక, మద్యం, సిమెంట్, తదితర గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన అన్ని వస్తువులపై వైసిపి ప్రభుత్వం రేట్లు పెంచిందని, గత ప్రభుత్వంలో ఉన్న రేట్లకు ఈ ప్రభుత్వంలో ఉన్న రేట్లకు మధ్య వ్యత్యాసాన్ని బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశమైందని యువతకు ఉద్యోగాలు లేవు, రైతులకు మద్దతు ధర లేదు, మహిళలకు రక్షణ లేదు, కార్మికులకు పని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధి కేవలం ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి ఎర్రన్నాయుడు



పోలవరం (చైతన్యరథం) నవంబరు 02: ఎర్రన్నాయుడు లాంటి మహా నేతను తెలుగు జాతీ కోల్పోయి అప్పుడే పదేళ్లు కావడం బాధాకరమని, ఆయన మన మధ్య లేకపోయినా ఎర్రన్న ఆశయాల్ని మనం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బొరగం శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. కేంద్రమంత్రి, ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ, గల్లి నుండి ఢిల్లీ వరకు మరియు ఐక్యరాజ్యసమితిలో భారత గళాన్ని వినిపించిన గొప్ప నాయకులు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి ఎర్రన్నాయుడు అని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఆయన వర్ధంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు కృష్ణ, టౌన్ పార్టీ అధ్యక్షులు పోతుల శ్రీను, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు డొకల నాగేశ్వరరావు, రోంగల అప్పారావు, ఎస్వీఆర్, రొంగల సుబ్బారావు, పూడి వీరబాబు, పూడి వెంకట్రావు, పూడి అప్పారావు, డోకల కృష్ణ, డోకల అప్పారావు, బోరపాటి పెద్దఅబ్బులు, పూడి చిన్నబ్బాయి, జల్లేపల్లి జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాక్షస పాలనకు చరమగీతం పాడాలి

● శ్రేణులకు అయితాబత్తుల ఆనందరావు పిలుపు



అమలాపురం (చైతన్యరథం) నవంబరు 02: రాష్ట్రంలో ఉన్న రాక్షస పాలన పోవాలంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరు సహకరించి వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు శ్రేణులకు పిలువునిచ్చారు. బుధవారం ఆనందరావు అధ్యక్షతన పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ కన్వీనర్ల క్రమ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో బూత్ కన్వీనర్ల పాత్ర ఎంతో కీలకమని, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు గ్రామ కమిటీలను సమన్వయం చేసుకుంటూ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ పరిశీలకులు పెచ్చెట్టి బాబు, మెట్ల రమణ బాబు, పెచ్చెట్టి చంద్రమౌళి, ధూళిపూడి బాబీ, బాలాజీ వేమ, మంతెన శీతారామరాజు ప్రసంగించారు. ఈకార్యక్రమం నందు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడి స్వామి నాయుడు, జిల్లా పార్టీ రైతు అధ్యక్షులు మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, పట్టణ పార్టీ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, అమలాపురం రురల్ మండల పార్టీ అధ్యక్షులు మల్లుల పోలయ్య, అల్లవరం పార్టీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు, ఉప్పలగుప్తం మండల పార్టీ అధ్యక్షులు అరిగెల నానాజీ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బడుగు సత్యనారాయణ, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి నల్లా స్వామి, జిల్లా పార్టీ కార్యదర్శి మాడ మాధవి, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి దత్తుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి రాజులపూడి భీముడు, రాష్ట్ర పార్టీ తెలుగుమహిళా మీడియా కోఆర్డినేటర్ మాకిరెడ్డి పూర్ణిమ, రాష్ట్ర యస్.సి.సెల్ కార్యదర్శి బత్తుల సాయి, రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి దంతులూరి వాసురాజు, మాజీ జెడ్పీటీసీలు దేశంశెట్టి లక్ష్మి నారాయణ,అధికారి జయవెంకట లక్ష్మి, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు వేగిరాజు వెంకటరాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుత్తుల నాగేశ్వరావు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గొలకోటి చిన్న, నియోజకవర్గ యస్.సి.సెల్ అధ్యక్షులు ఈతకోట నాగేశ్వరావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కంకటాల రాంబాబు, నిమ్మకాయల చెలయ్య నాయుడు, మంద గెద్దయ్య, నార్గని శ్రీను, నడింపల్లి సుబ్బరాజు, కాకిలేటి సూర్యప్రకాష్, చిక్కం పెద్దబాబు, క్లస్టర్ ఇంచార్జులు కడలి వెంకటేశ్వరావు,అధికారి బాబ్జి, చొల్లంగి సాయిబాబు, పెద్దిరెడ్డి రాము, నడింపల్లి ఉదయబాబు, మాండలిక సుబ్రమణ్య శర్మ, అల్లూరి సత్యనారాయణ రాజు, అడపా కృష్ణ ప్రసాద్, దాట్ల గోపి రాజు, గుర్రం నరసింహ మూర్తి, కడలి రామకృష్ణ శెట్టి, పోతుల నాగరాజు, చిక్కం జంగమయ్య, నల్లా బాపందు, పెయ్యల దుర్గ రావు, రవణం మధు, పందు వెంకటేశ్వరావు, యరగర్ధ వెంకటేశ్వరావు, శెట్టిబత్తుల దిన్నా బాబు, కుంచె రమేష్, పెద్దిరెడ్డి పుల్లయ్య నాయుడు, వంటెద్దు బాబు, కాత్రు కృష్ణ, నామాడి తారక్, బుడితి రాజు, కాత్రు శ్రీనుబాబు, అయితాబత్తుల అజయ్, పచ్చిమాల ఏడుకొండలు, పొత్తుల బుజ్జి, పులిదిండి ఏడుకొంకలు, మంథా ఫణికుమార్, దేవరపల్లి వీరేష్ కుమార్ తదిరులు పాల్గొన్నారు.

# అందరికీ సంక్షేమ ఫలాలు చంద్రబాబుతోనే సాధ్యం



డోన్ (చైతన్యరథం) నవంబరు 02: జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి శూన్యమని, అభివృద్ధి జరగాలన్నా, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా, సామాన్య ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా అది నారా చంద్రబాబుతోనే సాధ్యమని డోన్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనపై విముఖ వ్యక్తం చేస్తూ పలువురు వైసీపీ నేతలు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, డోన్ నియోజకవర్గం సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, నంద్యాల జిల్లా టిడిపి అధికార ప్రతినిధి విజయ్ భట్, సీనియర్ టిడిపి నాయకులు తిరుమలేష్ చౌదరి, బేతంచెర్ల మండల సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలింద్ర శ్రీనివాసులు యాదవ్, ప్యాపిలి మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, బేతంచెర్ల పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్షావల్లి చౌదరి, సీనియర్ టిడిపి నాయకులు మేకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పథకాల నిర్వీర్యంతో పేదలకు ఇబ్బందులు

● గద్దె రామ్మోహన్‌రావు ఆవేదన




విజయవాడ (చైతన్యరథం) నవంబరు 02:గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు పేదలకోసం ప్రత్యేకంగా చంద్రన్న భీమా, రెండు చేతులు లేని వారికి, కిడ్నీ బాధితులకు రూ.10 వేలు పెన్షన్లు, ఒంటరి మహిళల పెన్షన్లు వంటి పథకాలు తెచ్చారని, అవి పేదలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని, కానీ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆ పథకాలను నిర్వీర్యం చేయడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని శాసనసభ్యులు గద్దె రామమోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం 5వ డివిజన్ క్రీస్తురాజపురంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్యాన్సర్‌తో ఇబ్బంది పడుతున్న 6 సంవత్సరాల యశ్వంత్ తల్లిదండ్రులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20 వేలు అర్థిక సహాయం అందజేశారు. అలాగే తంగిరాల యేసోబుకు స్వయం ఉపాధి చేసుకునే నిమిత్తం రూ.15 వేలు విలువ చేసే తోపుడు బండిని గద్దె రామ్మోహన్ తన సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎంతో మంది అనేక రకాల ధీర్ఘ కాలిక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కుటుంబంలోని వ్యక్తి మరణిస్తే ఆకుటుంబం రోడ్డున పడకుండా చంద్రన్న భీమా పథకంతో ఆ కుటుంబాలకు రూ.2 లక్షల నుంచి 5 లక్షల వరకు భీమా చెల్లించి వారిని ఆదుకోవడం జరిగిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక చంద్రన్న భీమా లేదని, కిడ్నీ బాధితులను పట్టించుకోవడం లేదని, ఒంటరి మహిళల పెన్షన్లు తీసివేసి ఒంటరి మహిళ అనే పథానికి అర్థం లేకుండా చేశారన్నారు. కేవలం సంవత్సరానికి రూ.10 వేలు ఇచ్చి అందరినీ లక్షాధికారులను చేశానంటూ జగన్ ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు.

**బూత్ కన్వీనర్లతో సమావేశం**

5వ డివిజన్‌లోని తెదేపా బూత్ కన్వీనర్లతో గద్దె రామ్మోహన్‌రావు సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కూడా ఓటర్ లిస్టులు వెరిఫికేషన్ చేసి, అందులో ఏమైనా దొంగ ఓట్లు ఉంటే గుర్తించాలన్నారు. ఈ నెల 9లోపు కొత్త ఓటర్ లిస్టు వస్తుందని దాన్ని అందరూ క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. రానున్న ఎన్నికలో తప్పని సరిగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు నందిపాటి దేవానంద్, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, దావులూరి వెంకటేశ్వరరావు, కోడూరు సుబ్రమణ్యం, షేక్. ఫరీవ్, రాచమళ్ళ ఆంజనేయులు, సిద్దెల వివేక్, ఏసుపోగు మోజేష్ తదితరులు ఉన్నారు.

# కల్లు గీత కార్మికులపై జగన్‌రెడ్డి కపట ప్రేమ



పెదన (చైతన్యరథం) అక్టోబర్ 02: కల్లు గీత కార్మికులపై జగన్‌రెడ్డి కపట ప్రేమ కురిపిస్తున్నారని పెదన నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ వైఎన్‌ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిసిలకు ఏమీ చేసింది? అని ప్రశ్నించారు. 2019 ఎలక్షన్ ముందు ప్రగల్భాలు పలికి బిసి కులస్తుల ఓట్ బ్యాంక్ కోసం మోసపూరిత మాటలు చెప్పారని, అలాగే అన్ని కులాలను మోసం చేశారని మండిపడ్డారు. బిసి కులాలమీద అక్రమ కేసులు పెట్టడమే కాకుండా గత ప్రభుత్వంలో కల్లుగీత కార్మికుడు తాడి చెట్టు మీద నుండి పడి మరణిస్తే 5 లక్షల రూపాయలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక భీమాను రద్దు చేశారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో బిసి లకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేసి బ్యాంక్ రుణాలు ఇప్పించిన ఘనత చంద్రబాబుదేనని గుర్తుపెట్టుకోవాలన్నారు. జగన్‌రెడ్డి 56 కార్పొరేషన్లు ఏర్పాటు చశామని గొప్పగా చెప్పుకుంటున్నారు. వాస్తవానికి చైర్మన్‌లు కూర్చునేందుకు కనీసం కుర్చీలు కూడా లేకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే మంత్రి జోగిరమేష్‌కు బీసీలు గుర్తుకు వస్తారని, 2019లో అధికారంలోకి వచ్చిన ఆయన ఆదరణ పథకం ద్వారా లబ్ధిదారులకు కేటాయించాల్సిన పనిముట్లు ఎందుకు పనికిరాకుండాపోయాయి. బీసీలపై ప్రేమ ఒలకబోస్తున్న జగన్‌రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

# యువతకు టిడిపిలో ప్రాధాన్యత

● పార్టీలో పనిచేసే వారికే గుర్తింపు : మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



కశింకోట (చైతన్యరథం) నవంబరు 02: యువతకు ఎప్పుడు తెలుగుదేశం పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. యువత సోషల్ మీడియా వేదికగా వైసీపీ నిరంకుశ పాలనను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. పనిచేస్తేనే పదవులకు, వ్యక్తులకు గుర్తింపు ఉంటుందని అన్నారు. బుధవారం కశింకోట మండల,తాళ్ళ పాలెంలో మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి అధ్యక్షతన జరిగిన మండల తెలుగుయువత విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కశింకోట మండల తెలుగుయువత అధ్యక్షుడుగా సిద్దిరెడ్డి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పక్కుర్తి సంతోష్‌లు ఎన్నికైయ్యారు. ఉపాధ్యక్షులుగా సారివల్లి నానిబాబు, ఆనాల తాతీనాయుడు, గోగాడ వరహాలురావులు ప్రకటించారు. పదవులు కేవలం అలంకారం ప్రాయంగా వుండ కూడదని, ప్రతిఒక్కరూ నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసేవరకు కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను సత్కరించారు. ప్రతి గ్రామంలో కూడా గ్రామ తెలుగుయువత కమిటీలను త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామాలలో జరుగుతున్న అవినీతిపై పోరాడాలని పిలుపునిచ్చారు. మండల తెలుగు యువత కమిటీలో ఎన్నికైన ప్రతిఒక్కరూ వైకాపా నిరంకుశ విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కశింకోట మండల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

# సీఎం క్యాంప్ మహిళ ఆత్మహత్యయత్నం చేయడం బాధాకరం

● రాష్ట్రంలో రాజ్యమేలుతున్న అరాచకం : యనమల కృష్ణుడు




తుని (చైతన్యరథం) నవంబరు 02: వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యనమల కృష్ణుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని, అన్నవరానికి చెందిన ఆరుద్ర అనే మహిళ న్యాయం కోసం సీఎం క్యాంపు కార్యాలయం వద్ద ఆత్మహత్యాయత్నం చేయడం బాధాకరమన్నారు. తన కుతూరి వైద్యానికి తన సొంత ఇంటిని సైతం అమ్ముకునే స్వేచ్ఛ కూడా ఆమెకు లేకుండా చేయడం దారుణమన్నారు. మంత్రి గన్‌మెన్‌గా పనిచేస్తున్న వ్యక్తి సదరు మహిళను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. తనకు న్యాయం చేయమని గతంలో కాకినాడ కలెక్టరేట్ ముందు ఆరుద్ర ధర్నా చేసినప్పుడే ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఇంతవరకు వచ్చేదా? అని కృష్ణుడు ప్రశ్నించారు. ప్రజల సమస్యలు పరిష్కరించలేనప్పుడు పబ్లిసిటీకి పరిమితమైన స్పందన కార్యక్రమంతో ఎవరికి ఉపయోగమని ప్రశ్నించారు. కానిస్టేబుల్ కన్నయ్య గతంలో మంత్రి దాడిశెట్టి రాజా గన్‌మెన్‌గా పనిచేశారని అతనిపై చర్యలు తీసుకోని బాధితురాలకి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుని పట్టణ టీడీపీ ప్రెసిడెంట్ యినుగంటి సత్యనారాయణ, తుని పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి మళ్ళ గణేష్, కాకినాడ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు కుక్కడపు బాలాజీ, తుని నియోజకవర్గ కోఆర్డినేటర్ గుడివాడ అప్పలనాయుడు మాస్టారు,తుని నియోజకవర్గ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ దిబ్బ శ్రీను, పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గుంటూరు తూర్పులో బాదుడే బాదుడు

గుంటూరు (చైతన్యరథం), నవంబర్ 2: టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పిలుపుమేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గం 55వ డివిజన్ పరిధిలోని మూడు వంతెనల వద్ద బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి చిట్టీబాబు ఇంటిఇంటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రజాసమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి, 55వాడివిజన్ ప్రెసిడెంట్, కార్యవర్గం, టీడీపీ నాయకులు, కార్పొరేటర్లు, కార్పొరేటర్ అభ్యర్థులు, రాష్ట్ర, పార్లమెంటరీ, నగర పార్టీ నాయకులు , రాష్ట్ర,పార్లమెంట్, నియోజకవర్గ మహిళా విభాగం మహిళలు,అనుబంధ సంఘాలనాయకులు పాల్గొన్నారు.





# వైసీపీ పాలనలో చార్జీల మోత

## మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామర్ల రాజు

మంగళగిరి (చైతన్యరథం), నవంబర్ 2: వైసీపీ పాలనలో ప్రజలపై ఇంటి,చెత్త పన్నుల భారాలు, కరెంట్ కోతలు, చార్జీల మోత తప్ప జరిగిన అభివృద్ధి శూన్యమని, ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే సమయం వచ్చిందని మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామర్ల రాజు అన్నారు. మంగళగిరి పట్టణ 22వ వార్డు, రత్నాల చెరువు, సుందరయ్య నగరం, భగత్ సింగ్ నగర్ లో బుధవారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి పెరిగిన ధరల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రన్న బీమా, నిరుద్యోగ భృతి, విద్యాదీవెన, వివాహ కానుకలు, రంజాన తోఫాలు , క్రిస్టమస్ కానుక, సంక్రాంతి కానుకలు ఏమైపోయాయని ప్రశ్నించారు. బాదుడే బాదుడు కార్యక్రమం ప్రజల్లో చైతన్యం తెచ్చిందని, వైసీపీ ప్రభుత్వాన్ని త్వరలోనే ప్రజలు బాదుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కారంపూడి అంకమ్మరావు, 22వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు కాసిన కొండలరావు, బలభద్ర రమేష్, ఉపాధ్యక్షుడు కనకం రాజారాం, టి ఎన్ టి యు సి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గోసాల రాఘవ, కార్య నిర్వహణ కార్యదర్శి చింత వెంకటేశ్వరావు, మోడీ తిరుపతయ్య, పట్టణ కార్యనిర్వహణ కార్యదర్శిలు కొదమల సైమన్, నక్క రాజశేఖర్ , పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పేరం ఏడుకొండలు, పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింహాద్రి రామారావు, పట్టణ బీసీ సెల్ కార్య నిర్వాణ కార్యదర్శి ఒడిశా నరేష్ , నియోజకవర్గ అంగన్వాడి కార్యనిర్వహణ కార్యదర్శి దివి లక్ష్మి, పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు సింహాద్రి బేబీ రాణి, దివి పిచ్చయ్య ,22వ వార్డు పార్టీ నాయకులు బండపల్లి సురేష్, పొన్నం వెంకటేశ్వర్లు ,ఇమ్మంది రాజారావు, నాగులపల్లి మహేష్ ,సొంగ నాగేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.



# తాడే 'పిల్లి' అనేది ఇందుకే





## విజయవాడలోనూ పరదాలు

సీఎం జగన్ గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తే ఇళ్లు, వాణిజ్య సంస్థల ముందు బారికేడ్లు, పరదాలు కని పించేవి. ఇప్పుడు విజయవాడకు కూడా ఈ కట్టడి సంస్కృతి తాకింది. విజయవాడలో మంగళవారం వైఎస్సార్ జీవిత సాఫల్య, వైఎస్సార్ సాఫల్య పుర స్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమం జరిగే ఏకీ రుగూడేనికి చేరుకునేందుకు సీఎం జగన్ బెంజ్‌సర్కి ల్‌కు చేరుకుని అక్కడి నుంచి ఎంజీ రోడ్డులోకి తిరిగి గమ్యస్థానం చేరారు. బెంజ్ సర్కిల్ వద్ద రెండో ఫ్లైఓ వర్ కింద ప్రదేశమంతా ఖాళీగా ఉంటుంది. అక్కడ

## జిల్లా పర్యటనలకే కాదు.. ఇప్పుడు జగన్ రెడ్డి ఇంటి బయట అడుగు పెట్టినా పరదాలే...



## ఆసుపత్రుల రూపురేఖలు మార్చడం అంటే సెల్ ఫోన్ లైట్‌లో వైద్యం చేయడమా మంత్రి గారు

### చీకట్లోనే చికిత్స..



నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం అర్ధరాత్రి 1 గంటకు విద్యుత్ స్తంభం విరిగిపోవ డంతో కరెంటు సరఫరా నిలిచిపోయి దాదాపు 200 మంది రోగులు, వారి సహాయకులు అవస్థలు పడ్డారు. ఐసీయూలో ఉన్న రోగుల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారి, ఊపిరి పీల్చుకో వడం కష్టమైంది. మంగళవారం ఉదయం 11 గంటల వరకు ఇబ్బందులు తప్పలేదు. జనరేటర్ వినియోగానికి సంబంధించి రెండు లైన్లు బ్రేక్ కావడంతో వాడలేని పరిస్థితి. ఉదయం కంటి, ఆర్థో, చర్మవ్యాధి నిపుణుల ఓపీలో చీకటిగా ఉండ టంతో వైద్యులు సేవలందించడానికి ఇబ్బందిప డారు. రోగుల సహాయకులు సెల్‌ఫోన్ లైట్

### ఆస్పత్రుల రూపురేఖలు మార్చేస్తాం

నాడు-నేడు త్వరలో ప్రారంభం

- మౌలిక వసతులు మెరుగుపరుస్తాం
- డీసీలు జగన్‌ను గుండెల్లో పెట్టుకోవాలి
- వైద్య, ఆరోగ్యశాఖమంత్రి విడదల రజిని
- బాధ్యతల స్వీకరణ



దిశ Mon, 18 April 2022 https://epaper.dishadaily.com/c/67516930

## ఆసుపత్రులకు కనీసం జనరేటర్ సౌకర్యం కూడా కల్పించలేని దౌర్భాగ్యపరిస్థితిలో ఉంది మీ ప్రభుత్వం




మీ బ్రతుకులకు పేరే మార్చగలరు..
చరిత్ర మార్చలేరు..
భవిష్యత్తూ మార్చలేరు..
Dr.Y.S.R. UNIVERSITY OF
Dr.Y.S.R.